జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :220 పేజీలు 8 వెల : 5 బుధవారం 20 మే 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV
Contact : 94401 40418, 63038 17489

వాట్సాప్ మీసేవలో మరిన్ని జీహెచ్ఎంసీ సేవలు
అందుబాటులోకి కొత్తగా తొమ్మిది పౌర సేవలు
డిజిటల్ సేవలను మరింత విస్తరించిన ప్రభుత్వం

కులాలు, మతాల మధ్య చిచ్చుతో రాజకీయం

జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కులాలు మతాల పేరుతో విభజన రాజకీయాలు చేస్తున్నారని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో దళితులపై జరిగిన దాడులు మర్చిపోలేనివని చెప్పుకొచ్చారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో హత్యకు గురైన దళితుడు సుబ్రహ్మణ్యం నాల్గోవర్ధంతి మచిలీపట్నం బలరామునిపేటలోని ఎస్సీ కాలనీలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ నాయకులు, కాలనీలోని దళిత ప్రముఖులతో మంత్రి కొల్లు రవీంద్ర సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జగన్ హయాంలో ఒక్క దళితులనే కాదని.. బీసీలు, మైనార్టీలు కూడా పెద్దఎత్తున దాడులకు గురయ్యారని మంత్రి కొల్లు రవీంద్ర ప్రస్తావించారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దగ్గర డ్రైవర్‌గా పనిచేసిన దళితుడు సుబ్రహ్మణ్యంను చంపి శవాన్ని డోర్ డెలివరీ చేశారని ధ్వజమెత్తారు. నాడు ఆ కేసును తారుమారు చేసేందుకుచ

జగన్ అనేక ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ కేసును నిష్పక్షపాతంగా విచారిస్తుంటే సాక్షులను ట్యాంపర్ చేసే ప్రయత్నాలు చేశారని చెప్పుకొచ్చారు. మాస్క్ అడిగిన పాపానికి డా. సుధాకర్‌ని పిచ్చోడిని చేసి చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండ

మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.262 కోట్లు విడుదల

మన తీరంలో మనదే బోటు..మనదే వేట

పొరుగు రాష్ట్రాల మత్స్యకారులకు స్థానం లేదు

సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ

నెల్లూరు: మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం తుమ్మలపెంటలో 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.262 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. చరిత్రలో తొలిసారి రూ.262 కోట్లు మత్స్యకారుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. రూ.3,256 కోట్లతో 9 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. 'బోటూ మనదే.. వేటా మనదే' అని సీఎం అన్నారు. తీరం మనదే.. బోటు మనదే.. వేటా మనదే.. రాజీలేదు. ఎవరైనా వస్తే రానిచ్చే పరిస్థితి లేదు. భయపడేది లేదు. ఎవరి కోసమో మన జీవనోపాధి కోల్పోవడమేంటి? మన తీరంపై మనకే హక్కులుంటాయన్నారు. పొరుగు రాష్ట్రాలు రావడానికి లేదు. బోటు చొరబడగానే కలెక్టర్‌కు మెసేజ్ వస్తుంది. మెసేజ్ రాగానే అప్రమత్తమవుతాం.. ఎవరినీ రానివ్వం అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మత్స్యకారులకు ఎల్లప్పుడూ ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఆర్థిక భరోసా ఇస్తున్నాం. చరిత్రలో తొలిసారిగా రూ.260 కోట్లు మత్స్యకారుల ఖాతాల్లో వేశాం. గతేడాది 1,21,433 కుటుంబాలకు రూ.243 కోట్ల సాయం అందించాం. ఇవాళ 1,30,796 కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సాయం అందించాం. 2014-19లో మత్స్యసంపద ఉత్పత్తి 19.18శాతం పెరిగింది. కానీ, వైకాపా హయాంలో నాలుగు రెట్లు పడిపోయింది. వ్యవసాయం, నిర్మాణ రంగం తర్వాత.. మత్స్య సంపదపైనే ఎక్కువ మంది ఆధారపడ్డారు. దేశంలో రొయ్యల ఉత్పత్తిలో 80శాతం ఏపీ నుంచే ప్రపంచానికి ఎగుమతి అవుతున్నాయి. సముద్రపు నీటితో సీవీడ్ కల్చర్ చేస్తే డబ్బులే.. డబ్బులు. మగవాళ్లు వేటకు వెళ్తే.. మహిళలు సీవీడ్ పండించాలి. మహిళలకు ఆదాయం పెంచే మార్గాలు సూచిస్తున్నా.. పాటించండి. మత్స్యకారుల జీవితాలు మెరుగుపడాలి. వారి జీవితాల్లో వెలుగు నింపే బాధ్యత ఈ ప్రభుత్వానిదని సీఎం అన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై దుష్ప్రచారం

చేస్తున్నారని మండిపడ్డారు. ఫిషింగ్ హార్బర్‌లో మత్స్యకారులకు ఇబ్బందులు ఉండవన్నారు. జువ్వలదిన్నె హార్బర్‌ను త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు. 'జువ్వలదిన్నె హార్బర్ మీ సొంతం.. నకిలీ ప్రచారాలు నమ్మొద్దన్నారు. చేపలు తింటే డయాబెటిస్ రాదన్నారు. 'మీ చేపల ఉత్పత్తులకు మార్కెటింగ్ మేనేజర్‌గా పనిచేస్తా' అని అన్నారు. 200 మెకనైజ్డ్ బోట్ల మంజూరుతో పాటు రాయితీ ఇస్తామన్నారు.

ఆక్వాను ఎక్కువ చేయాలని సీఎం పేర్కొన్నారు. వైసీపీ హయాంలో మత్స్యకారుల సాయాన్ని రూపాయి కూడా పెంచలేదని సీఎం విమర్శించారు. 2019-24 మధ్య జగన్ విధ్వంసకర పాలన చేశారని మండిపడ్డారు. 18 నెలల్లో తిరుపతి నుంచి బుల్లెట్ వాహనాలు తయారీ మొదలవనుందని తెలిపారు. ప్రస్తుతం స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ మాట్లాడుతున్నట్లు వెల్లడించారు. టీడీపీ డీఎన్ఏలో బీసీలు ఉన్నారని.. మనది తిరుగులేని అనుబంధమని చెప్పుకొచ్చారు.

ఎపిలో వెయ్యి మినీ మార్టులు

తక్కువ ధరలకే సరుకులు అందచేస్తాం

పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

న్యూఢిల్లీరాబోయే రోజుల్లో ఏపీలో వెయ్యి మినీ మార్టులు ఏర్పాటు చేయనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రెండో రోజు దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రానికి చెందిన పలు కీలక అంశాలపై వారితో చర్చించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.మినీ మార్టుల ద్వారా మిల్లెట్స్ కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని మనోహర్ తెలిపారు. మినీ మార్టులలో మార్కెట్ ధరల కంటే తక్కువకు నాణ్యమైన సరకులు అందజేస్తామన్నారు. మరోవైపు.. అరకు కాఫీని దేశవ్యాప్తంగా అన్ని మిలిటరీ క్యాంటీన్లలో ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారని మంత్రి వివరించారు.

భానుడి ఉగ్రరూపం

ఆదిలాబాద్ జిల్లాలో మండుటెండలు

జనం బయటకు రాలేక నానా తిప్పలు

ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లాలో భానుడి ప్రతాపం కొనసాగుతున్నది. సోమవారం 44.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కాగా.. మంగళవారం కూడా అదే పరిస్థితి నెలకొంది. మండుటెండలతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు. ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఎండ తీవ్రత.. సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగుతున్నది. ఎండకు వడగాలులు తోడవడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారులు జనసంచారం లేక నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందడానికి ప్రజలు గొడుగులు, టోపీలు, తలకు టవల్స్ చుట్టుకుంటున్నారు. మంచినీరు, మజ్జిగ, లస్సీ ఇతర చల్లని పానీయాలు తీసుకుంటున్నారు. మరో నాలుగు రోజులపాటు ఎండ తీవ్రత ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని.. ఉదయం, సాయంత్రం పనులు చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

ఢిల్లీ హైకోర్టు జడ్జి జస్టిస్ స్వర్ణకాంత శర్మపై వ్యాఖ్యలు

అరవింద్ కేజ్రీవాల్, సిసోడియాలకు కోర్టు ధిక్కరణ నోటీసులు

యుద్ధప్రాతిపదికన పాలమూరు-రంగారెడ్డి

భూసేకరణ

హైదరాబాద్: పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ పక్రియను దగ్గరుండి యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయించాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులు, ప్రజా ప్రతినిధులను ఆదేశించారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి వీలైనంత త్వరగా భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. భూసేకరణ నిధుల విషయంలో జాప్యం జరగకుండా వెంటనే చెల్లింపులు జరిగేలా చూస్తామని సీఎం చెప్పారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్‌సీఆర్‌హెచ్‌ఆర్డీలో సమావేశమయ్యారు. ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి సీఎం కీలక సూచనలు చేశారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై జిల్లా మంత్రులు సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ భేటీలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘా రెడ్డి, రాకేశ్ రెడ్డి, వంశీకృష్ణ, వీర్లపల్లి శంకరయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

తెలంగాణలో శాస్త్రీయంగా వ్యర్థాల నిర్వహణ

న్యూఢిల్లీ: తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన తెలంగాణ విజన్-2047 లక్ష్యాలకు అనుగుణంగా భవిష్యత్ అవసరాలకు సరిపోయే విధంగా, సుస్థిరంగా, సమగ్రంగా, పర్యావరణహితంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం క్యూర్, ప్యూర్, రేర్ అభివృద్ధి విధానాన్ని అనుసరిస్తోందని, ఇందులో కోర్ అర్బన్ రీజియన్, పెరి అర్బన్ రీజియన్, రూరల్ అగ్రికల్చరల్ రీజియన్‌ల సమతుల్య అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. ఘన వ్యర్థాల నిర్వహణ అనేది ఇకపై కేవలం చెత్త సేకరణకు పరిమితం కాదని, అది వాతావరణ మార్పులకు ప్రతిస్పందన, పర్యావరణ సుస్థిరత, సర్క్యులర్ ఎకానమీ, ఉపాధి కల్పన, ఆర్థిక ఉత్పాదకతలతో నేరుగా అనుసంధానమై ఉందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పట్టణ పరిశుభ్రతతో, పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో మంగళవారం కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ అధ్యక్షతన ప్రారంభమైన రెండు రోజుల 'స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ 2.0' జాతీయ సమీక్ష సమావేశానికి తెలంగాణ రాష్ట్రం తరఫున ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు హాజరయ్యారు. మొదటి రోజు సమావేశంలో దేశంలోని పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, ఇంటింటి చెత్త సేకరణ, వ్యర్థాల శాస్త్రీయ ప్రాసెసింగ్, పాత చెత్త కుప్పల తొలగింపు, వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి, పీపీపీ విధానాలు, కొత్త ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనల అమలు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. రాష్ట్రాలు, నగరాలు అమలు చేస్తున్న అనుభవాలు, ఉత్తమ విధానాలను పరస్పరం పంచుకోవడంపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణ విధానాలు, సుస్థిర పట్టణాభివృద్ధి చర్యలు, స్వచ్ఛత కార్యక్రమాలు, సర్క్యులర్ ఎకానమీ దిశగా చేపడుతున్న కార్యక్రమాలను ఉప ముఖ్యమంత్రి సమావేశంలో వివరించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిన ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2026 దేశంలో వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలో కీలక మార్పుకు దారితీస్తున్నాయని తెలిపారు. కొత్త నిబంధనలు సంప్రదాయ చెత్త సేకరణ, డంపింగ్ విధానాలకే పరిమితం కాకుండా, 4-వే సోర్స్ సెగ్రిగేషన్, వికేంద్రీకృత వ్యర్థాల ప్రాసెసింగ్, పాత డంప్‌యార్డుల శాస్త్రీయ శుద్ధి, వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, సర్క్యులర్ ఎకానమీ, వార్డు స్థాయి బాధ్యత, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఈ దిశగా నిబంధనలు అమలులోకి రాకముందే పలు చర్యలు ప్రారంభించిందని వివరించారు. రాష్ట్రంలోని కోర్ అర్బన్ ప్రాంతాల్లో దాదాపు 9,596 ఎలక్ట్రిక్ స్వచ్ఛ ఆటో టిప్పర్లను ప్రవేశపెట్టే ప్రక్రియను తెలంగాణ ప్రభుత్వం చేపడుతోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ వాహనాల ద్వారా మున్సిపల్ కార్యకలాపాల్లో కార్బన్ ఉద్గారాలు తగ్గడంతో పాటు, శుభ్రమైన రవాణా విధానానికి మార్గం సుగమం అవుతుందని అన్నారు. వీటిని 4-వే సోర్స్ సెగ్రిగేషన్‌కు అనుగుణంగా విభజిత చెత్త నిల్వ స్థలాలతో రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఖీఖీ కోడ్ ఆధారిత పర్యవేక్షణ ద్వారా ఇంటింటి చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా అమలు చేయనున్నట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం వికేంద్రీకృత, పంపిణీ ఆధారిత వ్యర్థాల ప్రాసెసింగ్ వ్యవస్థలకు ప్రాధాన్యం ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తడి చెత్తను ఉత్పత్తి అయిన ప్రాంతాల సమీపంలోనే ప్రాసెస్ చేయడం, పొడి చెత్తను శాస్త్రీయంగా వేరు చేసి రీసైక్లింగ్ మరియు సర్క్యులర్ ఎకానమీ వ్యవస్థల్లోకి తీసుకురావడం, ల్యాండ్‌ఫిల్ ప్రాంతాలకు కనిష్ట వ్యర్థాలు మాత్రమే చేరేలా చేయడం ప్రభుత్వ విధానమని వివరించారు. తడి చెత్తను నగరాల్లో దూర ప్రాంతాలకు తరలించడం వ్యయభారంతో కూడుకున్నదిగా ఉండటమే కాకుండా, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా కూడా సుస్థిర విధానం కాదని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అందుకే వికేంద్రీకృత తడి చెత్త ప్రాసెసింగ్ కేంద్రాల ద్వారా స్థానిక స్థాయిలోనే వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. డంప్‌యార్డుల శాస్త్రీయ శుద్ధి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిన అంశమని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్‌లోని జవహర్‌నగర్ డంప్ యార్డ్ విషయంలో ఐఐటీ బాంబే సాంకేతిక సహకారం, సలహా సేవలను పొందుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. దీని లక్ష్యం మొక్కుబడి చర్యలకే పరిమితం కాకుండా, దీర్ఘకాలిక పర్యావరణ నిర్వహణ వ్యూహాన్ని రూపొందించడం, నిరంతర పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయడమని పేర్కొన్నారు. అలాగే ఆటోనగర్ డంప్ సైట్‌లో సుమారు 40 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 22 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాలను బయోమైనింగ్ ద్వారా ప్రాసెస్ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 30 శాతం వ్యర్థాలు ప్రాసెస్ అయ్యాయని వివరించారు. స్వాధీనం చేసుకున్న భూమిని మళ్లీ డంపింగ్ కోసం కాకుండా, భవిష్యత్తులో పార్కులు, క్రీడా సదుపాయాలు, ప్రజా వినియోగ మౌలిక సదుపాయాలుగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన?ప్రగతి ప్రణాళిక కింద పట్టణ స్థానిక సంస్థలు, జిల్లా యంత్రాంగాలు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

కార్యక్రమాలు విడివిడిగా చేపట్టిన పారిశుద్ధ్య చర్యలు కాదని, తెలంగాణ విజన్?2047కు అనుగుణంగా పట్టణాల సమ్మిళిత అభివృద్ధికి దోహదపడే సమగ్ర కార్యాచరణలో భాగమని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. జపాన్ దేశంలో ని కిటాక్యుష నగర అభివృద్ధి మోడల్ ఆధారంగా బందరావిర్యాల, సిద్దాపూర్ ప్రాంతాల్లో ప్రతిపాదించిన ఎకో టౌన్ తెలంగాణ సర్క్యులర్ ఎకానమీ ప్రయాణంలో ముఖ్యమైన ముందడుగని ఆయన పేర్కొన్నారు. 2047 నాటికి భారత్‌ను 30?35 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్య సాధనలో, తెలంగాణ రాష్ట్రం తన 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో కీలక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ సహా జాతీయ పరిశుభ్రత, పట్టణ పారిశుద్ధ్య ర్యాంకింగ్స్‌లో తెలంగాణ రాష్ట్రం నిరంతరం మెరుగైన ప్రదర్శన కనబరుస్తోందని, ఇది పౌరులు, పారిశుద్ధ్య కార్మికులు, స్థానిక సంస్థలు, ప్రభుత్వం కలిసి చేస్తున్న కృషికి నిదర్శనమని తెలిపారు. పరిశుభ్రత అనేది కేవలం నగరాల రూపురేఖలకు సంబంధించిన విషయం మాత్రమే కాదని, అది ప్రజారోగ్యం, మానవ గౌరవం, జీవన ప్రమాణాలతో ముడిపడి ఉందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. వ్యర్థాల నిర్వహణను పారిశుద్ధ్య కార్యక్రమంగా మాత్రమే కాకుండా, ఆర్థిక విలువ సృష్టించే ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. పరిశుభ్రత ప్రజల జీవనశైలిలో భాగం కావాలంటే చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జపాన్ తరహాలో మొదటి తరగతి నుంచే పాఠశాలల్లో పరిశుభ్రత, వ్యర్థాల వేర్పాటు,

పర్యావరణ బాధ్యత వంటి అంశాలను ఆచరణాత్మకంగా బోధించే అంశాన్ని అన్ని రాష్ట్రాలు పరిశీలించాలని ఆయన సూచించారు. ప్రజలు, స్థానిక సంస్థలు, పారిశుద్ధ్య కార్మికులు, పరిశ్రమ భాగస్వాములు, వివిధ సంస్థల సహకారంతో తెలంగాణ సుస్థిర పట్టణ నిర్వహణ, శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణ, సర్క్యులర్ ఎకానమీ అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విశ్వాసం వ్యక్తం చేశారు. సమావేశంలో పట్టణ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి తోఖన్ సాహు, కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీనివాస్ కటికితల,స్వచ్ఛ భారత్ మిషన్ డైరెక్టర్ రూపా మిశ్రా లతో సహా సంబంధిత కేంద్ర ప్రభుత్వ అధికారులు, తెలంగాణ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ముఖ్యమంత్రి కార్యదర్శి మానిక్ రాజ్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు వివిధ రాష్ట్రాల పట్టణాభివృద్ధి శాఖ మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వాట్సాప్ మీసేవలో మరిన్ని జీహెచ్ఎంసీ సేవలు

హైదరాబాద్: జీహెచ్ఎంసీకి సంబంధించిన పౌర సేవలను కొత్తగా మీసేవ వాట్సాప్, చాట్‌బాట్ ద్వారా తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రజలకు మరింత సౌకర్యం, అందుబాటు, పారదర్శకత కల్పించే దిశగా ఈ సేవలను విస్తరించారు. ఈ మేరకు ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ విభాగం ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నాయకత్వంలో మీసేవ ద్వారా పౌర సేవలను మరింతగా తీర్చిదిద్దుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

ఞష్ట్ర ప్రభుత్వ డిజిటల్ సేవల ప్రధాన వేదికగా ఉన్న మీసేవను వాట్సాప్, చాట్‌బాట్ ద్వారా మరింత విస్తరించారు. ఈ అదనపు డిజిటల్ ఛానల్‌ను 2025 నవంబర్ 18న ప్రారంభించారు. కొత్తగా జీహెచ్ఎంసీ ప్రాపర్టీ అసెస్‌మెంట్ రివిజన్, జనన ధ్రువీకరణ సవరణ, మరణ ధ్రువీకరణ సవరణ, బర్త్ హోమ్, డెత్ హోమ్, ప్రాపర్టీ డోర్ నంబర్ సవరణ, ప్రాపర్టీ పేరు సవరణ, ప్రాపర్టీ ట్యాక్స్ సేవలు, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ సేవలను వాట్సాప్ మీసేవలో చేర్చారు. ఞష్ట్రవ్యాప్తంగా పౌరులు ఈ సేవలను వాట్సాప్ ద్వారానే పొందవచ్చని ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ విభాగం తెలిపింది. సేవలు పొందేందుకు ముందుగా 8096958096 నంబర్‌ను మొబైల్‌లో పేరుతో సేవ్ చేసుకోవాలి. అనంతరం వాట్సాప్‌లో ఆ నంబర్‌కు సందేశం పంపాలి. అవసరమైన సేవ పేరు టైప్ చేసి, మెనూలో కనిపించే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఫారంలో అడిగిన వివరాలు, చెల్లింపు పూర్తిచేస్తే దరఖాస్తు వెంటనే వాట్సాప్ ద్వారా నమోదవుతుంది. వాట్సాప్ ఆధారిత మీసేవ వేదికకు ప్రారంభం నుంచి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని ప్రభుత్వం వెల్లడించింది. జనన ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, పోలీస్ చలాన్, విద్యుత్ బిల్లు, బీఐఈ ఫలితాల సేవలను ప్రజలు ఎక్కువగా వినియోగిస్తున్నట్లు తెలిపింది. రోజువారీ పరిపాలన సేవలకు వాట్సాప్‌పై ప్రజల ఆధారపడటం పెరుగుతోందని పేర్కొంది. డిజిటల్ సేవలను నిరంతరం విస్తరించడం, ప్రభుత్వ వ్యవస్థల విశ్వసనీయతను బలోపేతం చేయడం, పౌరులకు సులభమైన అనుభవం కల్పించడం తమ లక్ష్యమని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది.

పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యం

హైదరాబాద్: పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దేవాదుల, ఎస్ఎల్‌బీసీ, సీతారామ ప్రాజెక్టులతో సమాన ప్రాధాన్యం ఇస్తామని వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో పాలమూరు - రంగారెడ్డి పనులు 90శాతం పూర్తి అయ్యాయన్నది అసత్యమని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. భూసేకరణ లేకుండానే టెండర్లు పిలిచారని విమర్శించారు. మంగళవారం సచివాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. పాలమూరుకు కేసీఆర్ హయాంలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతామని చెప్పుకొచ్చారు. జూరాల ప్రాజెక్టులో పూడిక తొలగించి నిల్వ సామర్థ్యం పెంచుతున్నట్లు తెలిపారు. జూరాల అభివృద్ధికి ప్రతిపాదనలు చేశామని వివరించారు. వర్షాకాలానికి ముందే చెరువుల్లో పూడికతీత పనులు చేపడతామని స్పష్టం చేశారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేస్తామని తెలిపారు. 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. 1226 గ్రామాలకు తాగునీరు అందిస్తామని తెలిపారు. 15 రోజుల్లో మరోసారి ప్రగతి సమీక్ష నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. ఆయా ప్రాజెక్టుల పురోగతిపై సమగ్ర నివేదికలు ఇవ్వాలని అధికారులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

ఢిల్లీ హైకోర్టు జడ్జి జస్టిస్ స్వర్ణకాంత శర్మపై వ్యాఖ్యలు

అరవింద్ కేజ్రీవాల్, సిసోడియాలకు కోర్టు ధిక్కరణ నోటీసులు

న్యూఢిల్లీ: ఢిల్లీ హైకోర్టు జస్టిస్ స్వర్ణకాంత శర్మపై వ్యాఖ్యల కేసులో అరవింద్ కేజీవ్రాల్, మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్‌కు ఢిల్లీ హైకోర్టు షాక్ ఇచ్చింది. ముగ్గురికీ కోర్టు ధిక్కార నోటీసులు జారీ చేసింది. జస్టిస్ స్వర్ణకాంత శర్మపై వ్యాఖ్యల కేసుపై జస్టిస్ నవీన్ చావ్లా, జస్టిస్ రవీందర్ దుడేజాలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. అరవింద్ కేజీవ్రాల్, మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్‌లకు ధర్మాసనం కోర్టు ధిక్కార నోటీసులు జారీ చేసింది. వీరంతా నాలుగు వారాల లోపు సమాధానాన్ని దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. విచారణను ఆగస్టు 4వ తేదీకి వాయిదా వేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసును విచారిస్తున్న జస్టిస్ స్వర్ణకాంత శర్మను ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు, వారి మద్దతుదారులు టా÷-గ్ం÷ట్ చేశారు. సోషల్ మీడియాలో కొన్ని పోస్టులు, వీడియోలు పెట్టారు. ఓ విద్యాసంస్థలో జస్టిస్ స్వర్ణకాంత శర్మ మాట్లాడిన పాత వీడియోను ఎడిట్ చేసి, ఆమె ఓ రాజకీయ పార్టీకి అనుకూలంగా మాట్లాడుతున్నట్లుగా తప్పుగా ప్రచారం చేశారు. మె ఈ కేసును నిష్పక్షపాతంగా విచారించలేరని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఆ ప్రచారంపై జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఫైర్ అయ్యారు. తనపై సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం సాగించారనే ఆరోపణలపై గురువారం స్వచ్ఛందంగా కోర్టు ధిక్కరణ చర్యలను ప్రారంభించారు. అదే సమయంలో ఈ కేసు విచారణ నుంచి తప్పుకొంటున్నట్టు ప్రకటించారు.

నేటి నుంచి కోస్తాంధ్రలో మండుటెండలు

అమరావతి:కోస్తాంధ్ర జిల్లాల్లో పెరుగుతున్న తీవ్ర ఎండలు, వడగాలుల పరిస్థితులపై ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. మే 19 నుంచి 'ఫీల్స్ లైక్' ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశముందని హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా మే 20 నుంచి 26 వరకు ఉత్తర, మధ్య కోస్తా జిల్లాల్లో తీవ్రమైన వడగాలులు వీచే అవకాశముందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో పట్టణ, స్థానిక సంస్థలకు ప్రభుత్వం అత్యవసర ఆదేశాలు జారీ చేసింది. వచ్చే ఏడు రోజుల పాటు హీట్ వేవ్ సన్నద్ధత చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించింది. ప్రజలకు హీట్ వేవ్ అలర్ట్‌లు, జాగ్రత్తలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని, వాట్సాప్, సోషల్ మీడియా, కేబుల్ నెట్‌వర్క్‌ల ద్వారా హెచ్చరికలు అందించాలని ఆదేశించింది. బస్టాండ్లు, మార్కెట్లు, ఆస్పత్రుల్లో తాగునీటి సదుపాయాలు కల్పించాలని.. అవసరమైతే చలివేంద్రాలు, తాత్కాలిక నీటి కియోస్కులు ఏర్పాటు చేయాలని పేర్కొంది. నీటి కొరత ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశాలు జారీ చేసింది. అలాగే కమ్యూనిటీ హాళ్లు, వార్డు సచివాలయాల్లో కూలింగ్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని, బస్ స్టాప్‌లు, మార్కెట్లు, జంక్షన్లలో నీడ సదుపాయాలు కల్పించాలని సూచించింది. వృద్ధులు, నిరాశ్రయులు, కార్మికుల కోసం ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొంది. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స అందుబాటులో ఉంచాలని ఆదేశించింది. మధ్యాహ్న వేళల్లో బయటి పనులు తగ్గించాలని, ఫీల్డ్ పనులను ఉదయం లేదా సాయంత్రం వేళల్లో నిర్వహించుకోవాలని సూచించింది. పారిశుద్ధ్యం, డ్రైనేజీ, తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపింది. తాగునీటి నాణ్యత పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించింది. హీట్ వేవ్ ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్‌లు యాక్టివ్‌గా ఉంచాలని, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించింది. వార్డు స్థాయిలో నోడల్ అధికారులను నియమించాలనీ ఆదేశించింది. జంతువులు, పక్షుల కోసం నీటి పాత్రలు ఏర్పాటు చేయాలని, హీట్ వేవ్ పరిస్థితులను ప్రతిరోజూ సమీక్షించాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించింది. అత్యవసర పరిస్థితులను వెంటనే జిల్లా యంత్రాంగానికి నివేదించాలని వారికి స్పష్టం చేసింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేశ్ కుమార్ మెమో జారీ చేశారు.

ప్రజలకు చేరువ కోసమే హైవే స్టేషన్లు

విశాఖపట్నం: ప్రజలకు చేరువగా ఉండేందుకు హైవే పక్కన పోలీసుస్టేషన్‌లను ప్రారంభించామని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ నియంత్రణకు అధునాతన సాంకేతిక పద్ధతులను వినియోగిస్తామని పేర్కొన్నారు. మంగళవారం కంచరపాలెం ట్రాఫిక్, ఎయిర్ పోర్ట్ ట్రాఫిక్, ఎయిర్ పోర్ట్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. విశాఖ ట్రాఫిక్ వింగ్ కోసం ప్రత్యేక ఐపీఎస్ అధికారిని నియమిస్తామని డీజీపీ తెలిపారు. రానున్న రోజుల్లో ఈ స్టేషన్‌లోనే సైబర్ క్రైమ్ స్టేషన్‌ను ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. కోస్టల్ సెక్యూరిటీ హెడ్‌క్వార్టర్ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. కోస్టల్ సెక్యూరిటీని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కోస్టల్ ప్రాంతంలో 21 పోలీసుస్టేషన్లు ఉన్నాయని వెల్లడించారు. ప్రజా భద్రత, మహిళల రక్షణెళి తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. మహిళలకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కొవాలని డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా సూచించారు.

తీరప్రాంత భద్రతపై అప్రమత్తం

నెల్లూరు: ఏపీ సముద్ర తీర ప్రాంత భద్రతపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సముద్రంలో నిరంతర గస్తీ కోసం పలు శాఖల అధికారులు, స్థానిక మత్స్యకారులతో సీ పెట్రోలింగ్ జాయింట్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. నెల్లూరు సముద్ర తీరంలో నిరంతర గస్తీ కోసం ఏర్పాటు చేసిన జాయింట్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ పెట్రోలింగ్ కేంద్రాన్ని సీఎం చంద్రబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. డ్రోన్ల ద్వారా గస్తీ నిర్వహిస్తూ, హెచ్చరికలు జారీ చేసే సాంకేతిక పరిజ్ఞానాన్ని అధికారులు ప్రదర్శించారు. తమిళనాడు, పాండిచ్చేరి మరబోట్ల కదలికలపై శాటిలైట్ చిత్రాల సాయం తీసుకోవాలని ఆదేశించారు. జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థలను విస్తృతంగా వినియోగంలోకి తేవాలని సూచించారు. ఏపీ వ్యాప్తంగా ఫిష్ సీడ్ ఉత్పత్తిని పెంచాలని అధికారులకు సీఎం చంద్రబాబు మార్గనిర్దేశర చేశారు. ఇదిలావుంటే నెల్లూరు జిల్లా తుమ్మలపెంటలో నిర్వహించిన 'మత్స్యకారుల సేవలో' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం చేపల మార్కెట్‌కు వెళ్లి చేపలు కొనుగోలు చేశారు. అనంతరం మత్స్యకారుడు తానంగారి గిరిబాబు ఇంటికి వెళ్లారు. ఆయన ఇంట్లో చేపల కూర వండుతుండగా ముఖ్యమంత్రి కూడా కాసేపు గరిటె తిప్పారు. ఆ తర్వాత గిరిబాబు కుటుంబంతో కలిసి భోజనం చేశారు.

శారీరక సాక్షరత ప్రాముఖ్యం పెరగాలి

హైదరాబాద్: గచ్చిబౌలి స్టేడియం వేదికగా నిర్వహించిన యూత్ అండ్ స్పోర్ట్స్ వీక్-2026' కార్యక్రమంలో పద్మభూషణ్ పురస్కార గ్రహీత పుల్లెల గోపీచంద్ 'ఫిజికల్ లిటరసీ' అంశంపై ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చారు. తెలంగాణ క్రీడాశాఖ ఆధ్వర్యంలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మే 18 నుంచి 23 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యువత సాధికారత, ఫిట్‌నెస్ ప్రోత్సాహం ప్రధాన లక్ష్యాలుగా ఈ వేడుకలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ, శారీరక సాక్షరత ప్రాధాన్యత కేవలం క్రీడాకారులకు మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి వర్గానికీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు. యువతలో ఆరోగ్యకర జీవనశైలి, క్రమశిక్షణ, మానసిక దృఢత్వం, క్రీడాస్ఫూర్తి పెంపొందించడంలో ఫిజికల్ లిటరసీ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. క్రీడారంగం దేశానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకువచ్చే ముఖ్యమైన రంగాల్లో ముందుంటుందని, ఆరోగ్యవంతమైన సమాజం అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో డా. ఎ. సోనిబాలా దేవి మాట్లాడుతూ, రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి, గ్రామీణ స్థాయిలో క్రీడల ప్రోత్సాహంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. యూత్ అండ్ స్పోర్ట్స్ వీక్-2026' ద్వారా శారీరక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, క్రీడల్లో సామాజిక భాగస్వామ్యాన్ని విస్తరించడం, రాష్ట్రంలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడం లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు సుజాత, రవితేజ, గచ్చిబౌలి స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కన్నం మధు, కోచ్‌లు మరియు యువ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భూసార ఆరోగ్య పరిరక్షణలో శ్రద్ధ అవసరం

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు పంట దిగుబడుల్లో కీలకపాత్ర పోషించే భూసార ఆరోగ్య పరిరక్షణ, రసాయన ఎరువుల వినియోగం తగ్గింపు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు, 90 శాతం సబ్సిడీపై జిప్సం ఎరువులను అందిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో నిర్వహించిన రైతు నేస్తం 92వ ఎపిసోడ్ కార్యక్రమంలో రాష్ట్రంలోని సుమారు 1,600 వేదికల ద్వారా వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యంతో రైతులు, వ్యవసాయ అధికారులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి కే. సురేంద్రమోహన్, వ్యవసాయ శాఖ సంచాలకులు బి. గోపి, ఉద్యానవన శాఖ సంచాలకులు యాస్మిన్ భాష, తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు, జిప్సం ఎరువులు పంపిణీ చేసారు. అనంతరం పచ్చిరొట్ట పంటల సాగు, జిప్సం వాడకం ద్వారా భూసార ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీదేవి రైతులకు సాంకేతిక వివరాలు తెలియజేశారు. ఞార్యక్రమంలో భాగంగా వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయినప్పటికీ వ్యవసాయంపై ఆసక్తితో ఆయిల్‌పామ్ సాగు చేస్తూ మంచి లాభాలు పొందుతున్న ఖమ్మం జిల్లా రఘునాథపల్లి రైతు మహేష్ తన అనుభవాలను వివరించారు. జిప్సం వాడకం ద్వారా క్షార ప్రభావిత భూముల్లో సాధించిన ఫలితాలను, ఉద్యాన పంటల్లో వచ్చిన లాభాలను సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామానికి చెందిన నాగేశ్వర్ రెడ్డి వివరించారు. అలాగే పచ్చిరొట్ట పంటలైన జీలుగ, జనుము సాగు ద్వారా రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించిన అనుభవాలను సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన మహేందర్, నిజామాబాద్ జిల్లా ఆలూరు గ్రామానికి చెందిన సూర్యరెడ్డి రైతులతో పంచుకున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భూసార ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. పంట దిగుబడుల్లో నేల ఆరోగ్యం కీలకపాత్ర పోషిస్తుందని, రైతులు భూసార పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భూమిలో సేంద్రియ కర్బనాన్ని పెంపొందించడంతో పాటు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడంలో పచ్చిరొట్ట పంటలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలో జీలుగ, జనుము, పిల్లిపెసర వంటి పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నట్లు చెప్పారు. సాయిల్ హెల్త్ అండ్ ఫెర్టిలిటీ పథకం ద్వారా 90 శాతం సబ్సిడీపై జిప్సం ఎరువులు అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో 11,456 మెట్రిక్ టన్నుల జిప్సం పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసినట్లు, ఇప్పటికే 10 జిల్లాల్లో 3,523 మెట్రిక్ టన్నుల జిప్సం అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. బ్సిడీపై అందిస్తున్న పచ్చిరొట్ట విత్తనాలు, జిప్సం ఎరువులపై క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. కార్యక్రమం చివరలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన రైతులు అడిగిన సాగు సంబంధిత సందేహాలకు వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు సమాధానాలు ఇచ్చారు.

ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

హైదరాబాద్:జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మంగళవారం డా.బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి ముందుగా గన్ పార్క్ ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం పరేడ్ గ్రౌండ్ వేడుకల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్, గన్ పార్కు వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ వేడుకల ఏర్పాట్లపై ప్రతి శాఖ నుంచి ఒక నోడల్ అధికారి నియమించి సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా పరేడ్ గ్రౌండ్ కు వచ్చే వాహనాలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేసి ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించారు.వాటర్ ప్రూఫ్ షామియానాలు, బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బీ శాఖను ఆదేశించారు. సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణ తోపాటు తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

వెదురు పంట సాగు గురించి మహిళా రైతులకు అవగాహన కార్యక్రమం

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ

డ్వాక్రా సంఘాలలోని మహిళా రైతులు అదనపు ఆదాయం కొరకు ఇండస్-ట్రీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా రైతులు వెదురు పంట సాగు చేస్తే మూడు సంవత్సరముల తర్వాత ప్రతి సంవత్సరం లక్ష రూపాయలు అదనంగా ఆదాయం పొందవచ్చని డ్వాక్రా సంఘాల జిల్లా అధికారి రంగారావు, నాయక్, ఫారం ఏపిఎం సురేష్, ఆళ్లగడ్డ మండల డ్వాక్రా ఏపీఎం విజయ్ గోపాల్ లు పేర్కొన్నారు. మంగళవారం ఆళ్లగడ్డ పట్టణంలోని డ్వాక్రా మండల సమైక్య కార్యాలయం నందు ఏబీఎన్ విజయ్ గోపాల్ ఆధ్వర్యంలో సీసీలకు, డ్వాక్రా సంఘాల నాయకురాలకు వెదురు పంట సాగుపై ఇండస్ - ట్రీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి "ప్రసంగి" అవగాహన కల్పించారు. 37 సెంట్లలో 60 మొక్కలు నాటుకోవచ్చని మూడు సంవత్సరాల అనంతరం మహిళా రైతులకు లక్ష రూపాయలు వెదురు పంట ద్వారా పొందవచ్చునని తెలిపారు. వెదురు పంట మధ్యలో అంతర్ పంటలు కూడా వేసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి మహిళా రైతులు వెదురుపంట వేసుకునేలా వారికి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులు సిబ్బందికి సూచించారు.

ఆన్‌లైన్ మందుల దందాకు చెక్ పెట్టండి

20న దేశవ్యాప్త కెమిస్టుల బంద్

పత్తికొండ/తుగ్గలి/మద్దికేర: ఉదయం న్యూస్:

ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలు,కార్పొరేట్ సంస్థల అడ్డగోలు డిస్కౌంట్లు,నకిలీ మందుల దందాపై కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత కెమిస్టుల సమాఖ్య (ఏఐఓసిడి) మే 20వ తేదీ బుధవారం దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది.ఈ బంద్‌కు ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్ ఉ డ్రగ్గిస్ట్ అసోసియేషన్,కర్నూలు జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించాయి.దీంతో బుధవారం జిల్లాలోని అన్ని మెడికల్ షాపులు 24 గంటల పాటు మూసివేయనున్నారు.అత్యవసర సేవలకు మాత్రం కొన్ని దుకాణాలను అందుబాటులో ఉంచుతామని నిర్వాహకులు తెలిపారు.ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను పూర్తిగా నిలిపివేయాలని,కార్పొరేట్ సంస్థలు ఇస్తున్న అధిక డిస్కౌంట్లను నియంత్రించాలని,నకిలీ మందుల విక్రయాలను అరికట్టాలని కెమిస్ట్ల ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు.దీనికి కారణమైన జిఎస్ఆర్ 220 నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరించాలన్నారు.ఈ సందర్భంగా కర్నూలు జిల్లా అధ్యక్షులు యాడికి పుల్లయ్య మాట్లాడుతూ, ఆన్‌లైన్ ఫార్మసీల వల్ల చిన్న మెడికల్ షాపుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం వల్ల ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందన్నారు.కార్పొరేట్ డిస్కౌంట్ల పేరుతో మందుల నాణ్యత దెబ్బతింటోందని ఆరోపించారు. రోగులకు కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని,ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటం ఆగదని రాష్ట్ర అధ్యక్షులు పి. వెంకట రత్నం,ప్రధాన కార్యదర్శి కె. కరుణ కుమార్ గుప్త స్పష్టం చేశారు.ఈ దేశవ్యాప్త బందుకు ప్రతి ఒక్క కెమిస్ట్ మద్దతు తెలపి దుకాణాలను 24 గంటల పాటు మూసివేయాలని జిల్లా కార్యదర్శి ఎం. శ్రీధర్, కోశాధికారి జి. విజయ్ కుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ సభ్యులు, పత్తికొండ నియోజకవర్గ మెడికల్ షాప్ యజమానులు,కెమిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

దేవుడిని కూడా రాజకీయాల్లోకి లాగడంపై....

బ్రహ్మం గారి మఠం ఉదయం ప్రతినిధి

బ్రహ్మంగారి మఠం మండలం బోడపాడు గ్రామంలో కూటమి ప్రభుత్వంపై ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం..దేవుడిని సైతం రాజకీయాలోకి లాగుతూ కూటం ప్రభుత్వం చోద్యం చూస్తోంది. బోడపాడు గ్రామంలో గత వారం రోజులుగా ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు జరుగుతుంటే కూటమి ప్రభుత్వం అడ్డుకుంటుంది. పోలీసులను అడ్డం పెట్టుకొని గ్రామంలోని వైయస్ఆర్ సీపీ నాయకులను వారం రోజులుగా స్టేషన్ చుట్టూ తిప్పుకుంటున్నారు. దేవుడితో పెట్టుకుంటే నాశనం అవుతారనేది కూటమి నాయకులు గ్రహించాలి. చివరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్న వాటిని కూడా పోలీసులు అడ్డుకోవడం దారుణం. రాబోయే రోజులో వివాహాలు చేసుకోవాలన్న కూటమి నాయకుల అనుమతి తీసుకోవాలేమో అని ప్రజలు అనుమానిస్తున్నారు. గ్రామంలో వైయస్ఆర్ సీపీ నాయకులు ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తే పోలీసులను అడ్డం పెట్టుకొని అడ్డుకుంటున్నారు. కూటమి ప్రభుత్వంలో ఇంత అన్యాయమా అంటూ ప్రజలు ఛీ కొడుతున్నారు. దేవుడిని సైతం రాజకీయాల్లోకి లాగడం బాధాకరం. భవిష్యత్తులో ప్రతిదానికి కూటమి నాయకులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంటుంది. ఈ కార్యక్రమంలో మైదుకూరు శాసనసభ్యులు సెట్టిపల్లె రఘురామిరెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ రామ గోవిందరెడ్డి, బద్వేల్ శాసనసభ్యురాలు డాక్టర్ వెంకట సుధా,ఇతర నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మా షాపులు ముందు అడ్డంగా ఆటోలు నిలుపుదలను తొలగించాలని ఆర్టీసీ మేనేజర్ కు వినతి పత్రం

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు పట్టణంలో ఏపీఎస్ఆర్టీసీ కాంప్లెక్స్ లో షాపులు అద్దెకు తీసుకొని లక్షల రూపాయలు అడ్వాన్సులు ఇచ్చి వేలకు వేలు బాడుగులు చెల్లిస్తున్నామని వివిధ రకాలుగా వ్యాపారాలు కొనసాగిస్తున్నాము గత కొన్ని రోజులుగా మా దుకాణాల ముందు ఆటోలు అడ్డంగా నిలపడం వల్ల మాకు వచ్చే కస్టమర్లు కు ఇబ్బంది ఏర్పడి వ్యాపారాలు జరగడంలేదని తెలిపారు ఇందుకోసం ఆర్టీసీ మేనేజర్ కి మా సమస్యలు పై వినతిపత్రం రాసి షాపులో ముందు అడ్డంగా ఉన్న ఆటో లను తొలగించాలని తెలిపారు దీనికి స్పందించిన ఆర్టీసీ మేనేజర్ వెంటనే పట్టణ సీఐ కి వినతిపత్రం ఫార్వర్డ్ చేస్తానని ఇటు షాపులు ముందు ఆటోలు ప్రైవేట్ వాహనాలు నిలుపుకుండా చూస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్టిసి షాపులు అద్దెకు తీసుకున్న వారు నరేంద్ర పరమేష్ పార్వతమ్మ సురేష్ హరికృష్ణ గౌస్ మంజు తదితరులు పాల్గొన్నారు

సున్నిపెంట ప్రజల హక్కుల కోసం అఖిలపక్షంతో పోరాటం: మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి హెచ్చరిక

"సున్నిపెంటలో ఇరిగేషన్ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న బాధితులకు అండగా ఉంటాం. అవసరమైతే నా సొంత ఖర్చులతో సుప్రీంకోర్టుకు వెళ్లైనా సరే ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తా.

ఉదయం ప్రతినిధి

శిల్పా చక్రపాణి రెడ్డి గారు వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా సుండిపెంటను గ్రామపంచాయతీగా అభివృద్ధి చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకున్నామని మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగానే నాలుగు గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేయడంతో పాటు, సున్నిపెంటను ప్రత్యేక గ్రామపంచాయతీగా మారుస్తూ అప్పటి ప్రభుత్వం ప్రత్యేక జీవో (+ూ) జారీ చేసిందని గుర్తు చేశారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సున్నిపెంట భూములు మరియు స్థలాలను తిరిగి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ పరిధిలోకి తీసుకెళ్లేలా కొత్త జీవోను తెచ్చారని శిల్పా చక్రపాణి రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. ఎమ్మెల్యే స్వార్థ పూరిత నిర్ణయాల వల్లే ఇప్పుడు సున్నిపెంట గ్రామపంచాయతీ సమస్య మళ్లీ మొదటికి వచ్చిందని మండిపడ్డారు.ఒక న్యాయవాది హైకోర్టులో వేసిన పిల్ (ూ×ూ) పై జడ్జిమెంట్ రావడంతో, ప్రస్తుతం సున్నిపెంట గ్రామంలోని ఇరిగేషన్ క్వార్టర్స్, స్థలాలపై జిల్లా కలెక్టర్ మరియు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు సర్వేలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఇదే తరుణంలో ఎమ్మెల్యే అనుచరులు గ్రామంలో ప్రత్యేకంగా సర్వేలు చేస్తూ, పేద ప్రజల ఇళ్ల ప్లాట్లను లాక్కోవడానికి కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సుంటిపెంట ప్రజల ప్రయోజనాలే పరమావధిగా భవిష్యత్ పోరాటాన్ని ఉధృతం చేస్తామని శిల్పా చక్రపాణి రెడ్డి స్పష్టం చేశారు. అన్ని సంఘాలు, రాజకీయ పార్టీలను కలుపుకొని సుండిపెంట ప్రజల తరఫున ఒక బలమైన అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి పోరాడుతాం.ఇరిగేషన్ క్వార్టర్స్ లో నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరికీ వారి ఇల్లు దక్కేలా చూస్తాం. అవసరమైతే సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని సుప్రీంకోర్టును ఆశ్రయించి బాధితులకు న్యాయం చేకూరుస్తాం. క్వార్టర్స్ లో ఉంటున్న నిరుపేదలకు ఇళ్లు ఇప్పించకపోతే, నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసే పనులను, ఆయన కార్యక్రమాలను ప్రతి అడుగునా అడ్డుకుంటాం.సున్నిపెంట ప్రజల హక్కులను కాలరాస్తూ, వారిని ఇళ్ల నుంచి ఖాళీ చేయించాలని చూస్తే సహించేది లేదని, ప్రజల పక్షాన వైఎస్ఆర్సిపి శ్రేణులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయని శిల్పా చక్రపాణి రెడ్డి హెచ్చరించారు.

దేవుడి స్థలాన్ని ఆక్రమిస్తే ఊరుకోం..!

కమిషనర్ అవినీతి వల్లే ఎమ్మిగనూరులో ఉద్రిక్తతలు
వైఎస్ఆర్సీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం నారాయణ రెడ్డి

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు

పట్టణంలోని 'కోతుల బావి' ఆంజనేయ స్వామి ఆలయ భూమి వివాదానికి మున్సిపల్ కమిషనర్ ఏకపక్ష నిర్ణయాలే కారణమని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి గడ్డం నారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రశాంతంగా ఉండే ఎమ్మిగనూరులో కమిషనర్ తన స్వార్థ ప్రయోజనాల కోసం ఉద్రిక్తతలు రేపుతున్నారని మండిపడ్డారు. ఆలయ స్థలంలో ప్రైవేట్ బంకులు (షెడ్లు) వేయించడానికి కమిషనర్ డబ్బులు వసూలు చేశారనే ప్రచారం జరుగుతోందని ఆరోపించారు. ఆ డబ్బులు తిరిగి ఇవ్వలేకనే, ఇక్కడ బండలు పాతి భక్తులను, ప్రజలను మభ్యపెడుతున్నారని దుయ్యబట్టారు. కమిషనర్ నిజాయితీపరుడైతే ఈ వివాదమే వచ్చేది కాదన్నారు. కమిషనర్‌కు కేవలం గుడి స్థలమే రోడ్డు మార్జిన్‌లా కనిపిస్తోందా? అని ఆయన ప్రశ్నించారు. గాంధీ సర్కిల్ నుంచి సోగనూరు రోడ్డు వరకు ఎన్నో అక్రమ నిర్మాణాలు, అక్రమ అంగళ్లు ఉన్నా పట్టించుకోకుండా, కేవలం ఆలయాన్నే లక్ష్యంగా చేసుకోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని నిలదీశారు. రోడ్డు విస్తరణ చేయాలనుకుంటే గాంధీ సర్కిల్ నుంచే మొదలుపెట్టాలని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేవాలయ భూములను, దేవుడి మాన్యాలను కాపాడాలని చెప్తుంటే, ఇక్కడి కమిషనర్ అందుకు విరుద్ధంగా ప్రవర్తించడం సరికాదన్నారు. దేవుడి స్థలాన్ని కాపాడాలని శాంతియుతంగా అడుగుతున్న భక్తులను, హిందూవులను గుండాలు, రౌడీల్లా భావించి సుమారు 300 మంది పోలీసులతో బందో బస్తు ఏర్పాటు చేయడం, అక్రమంగా అరెస్టులు చేయించడం, కేసులు పెట్టడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఖండించారు. భక్తులెవరూ వారి సొంత ఇళ్ల కోసం స్థలాలు అడగటం లేదని, కేవలం దేవుడి గుడి కోసమే పోరాడుతున్నారని గుర్తు చేశారు. ఇది కేవలం రాజకీయ వివాదం కాదని, మొత్తం హిందువుల మనోభావాలకు సంబంధించిన సమస్య అని ఆయన పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి కూడా ఆంజనేయ స్వామి భక్తులే కాబట్టి, ఆయన వెంటనే స్పందించి కమిషనర్ మొండివైఖరికి అడ్డుకట్ట వేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ ఇక్కడ కేవలం మూడు లేదా ఐదేళ్లు మాత్రమే ఉద్యోగం చేసి వెళ్ళిపోతారని, కానీ స్థానికంగా కలిసిమెలిసి ఉండేది తామేనని గుర్తు చేశారు. కేవలం స్వార్థ ప్రయోజనాలు, ధనదాహం కోసమే కమిషనర్ ఈ వివాదాన్ని పెద్దది చేస్తున్నారని, దేవుడి స్థలంతో పెట్టుకుంటే కమిషనర్ భవిషత్తుకే పెద్ద మచ్చగా మిగిలిపోతుందని, భగవంతుని ఆగ్రహానికి గురికాక తప్పదని గడ్డం నారాయణ రెడ్డి హెచ్చరించారు.

కర్నూలులో బీజేపీ ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమం

రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌ను కలిసిన తుగ్గలి నవీన్ రెడ్డి.

తుగ్గలి:ఉదయం న్యూస్: జిల్లా కేంద్రమైన కర్నూల్ నందు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ప్రశిక్షణ మహాభియాన్ 2026 శిక్షణ కార్యక్రమం కొనసాగుతోంది.బీజేపీ కార్యకర్తలకు సైద్ధాంతిక పరిజ్ఞానం,సంస్థాగత క్రమశిక్షణ అందించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.శిక్షణ శిబిరంలో కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ స్ఫూర్తిని ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు తుగ్గలి నవీన్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.పార్టీ బలోపేతం,క్షేత్రస్థాయి కార్యక్రమాలపై ఇరువురూ చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.రాష్ట్ర అధ్యక్షుడి సూచనల మేరకు ముందుకు వెళ్తామని నవీన్ రెడ్డి తెలిపారు.ఈ శిక్షణ మహాభియాన్‌కు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఆదోని శాసనసభ్యులు పార్థసారథి,ఆలూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుమ్మనూరు నారాయణ,తుగ్గలి మండల అధ్యక్షులు లక్ష్మన్న,తదితర బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

దేవరగట్టు హుండీ లెక్కింపు...

హోళగుంద,ఉదయం న్యూస్

మండలం పరిధిలో సుప్రసిద్ధ దేవరగట్టు శ్రీమాళ మల్లేశ్వర స్వామి ఆలయంలో ఆలూరు ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి,టిడిపి రాష్ట్ర ఆర్గనైజర్ వైకుంఠం శివప్రసాద్ సహకారంతో ఆలయ కమిటీ చైర్మన్ వీరన్నగప్ప ఆధ్వర్యంలో మంగళవారం హుండీ లెక్కింపు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ వచ్చిన మొత్తాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామన్నారు.ఆరు నెలలకు గాను శ్రీ మాళ మల్లేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం 4 లక్షల 50 వేల రూపాయలు (4,50,000) వచ్చినట్లు తెలిపారు.అలాగే హుండీలో ఒకటి వెండి గుర్రం వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ దిలీప్ కుమార్ గురజాల బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ లోక నాయక్,మూడు గ్రామాల కమిటీ సభ్యులు,పూజారి మల్లయ్య స్వామి,తదితరులు పాల్గొన్నారు.

ఎండకాలంలో ఇంటి బయట పడుకునే వారిని టార్గెట్ చేస్తున్న గొలుసు దొంగలు:

నేరాల అదుపునకు సిద్దిపేట పోలీసుల డీకాయ్ ఆపరేషన్

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్

తీవ్రమైన ఎండ వేడి కారణంగా రాత్రి వేళల్లో ఇళ్ల ముందు, బయట, మరియు బాల్కనీల్లో పడుకునే ప్రజలను ఆసరాగా చేసుకుని గొలుసు దొంగతనాలకు పాల్పడే నేరస్థులను పట్టుకోవడానికి సిద్దిపేట పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడటం, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమే ప్రధాన లక్ష్యంగా ఈ ఆపరేషన్ చేపట్టారు. దొంగల కదలికలపై నిశిత నిఘా ఉంచుతూ, వారిని పట్టుకోవడానికి పోలీసులు ఈ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. సిద్దిపేట పోలీస్ సిబ్బంది సామాన్య పౌరులలా, గ్రామాల్లో ఇళ్ల ముందు బయట పడుకుంటూ రాత్రంతా నిరంతరం నిఘా ఉంచుతున్నారు. ప్రజల భద్రత పట్ల అసాధారణమైన నిబద్ధతను ప్రదర్శిస్తూ, దౌల్తాబాద్ ఎస్సై అరుణ్ కుమార్ స్వయంగా స్థానిక గ్రామాలను సందర్శించి, రాత్రి వేళ ఒక గ్రామస్థుడి ఇంట్లో పడుకున్నారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా ఆయన అక్కడి పరిస్థితులను నిశితంగా గమనించడమే కాకుండా, గ్రామం యొక్క భద్రతను స్వయంగా అంచనా వేసి, గ్రామీణ ప్రజలలో బలమైన నమ్మకాన్ని, ధైర్యాన్ని నింపారు.గొలుసు దొంగల ముఠా అరెస్ట్, సొత్తు రికవరీ:సిద్దిపేట పోలీసులు ఇటీవల నమోదైన గొలుసు దొంగతనం కేసులను విజయవంతంగా ఛేదించి, ఒక వ్యవస్థీకృత ముఠాను అరెస్ట్ చేశారు.ఈ ముఠా పొలాలు, వ్యవసాయ క్షేత్రాలు, మరియు బైపాస్ రోడ్ల ద్వారా గ్రామాల్లోకి ప్రవేశిస్తూ, ముఖ్యంగా ఒంటరిగా ఉన్న ఇళ్లను టార్గెట్ చేస్తున్నట్లు విచారణలో తేలింది. అత్యాధునిక సాంకేతిక ఆధారాలు మరియు స్థానిక సీసీటీవీ కెమెరాల ఫుటేజీని క్షుణ్ణంగా విశ్లేషించి నిందితులను పట్టుకున్నారు. నిందితుల నుంచి దొంగిలించబడిన బంగారు ఆభరణాలను పోలీసులు విజయవంతంగా స్వాధీనం చేసుకున్నారు.

నాటకాలు ఆడుతోంది కూటమి ప్రభుత్వమే... వెలంపల్లిపై మాట్లాడే అర్హత బేగ్‌కు లేదు!

ఎన్టీఆర్ జిల్లా వైస్సార్సీపీ అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ కుమార్ ఘాటు కౌంటర్

నాటకాలు ఆడుతోంది కూటమి ప్రభుత్వమేనని వెలంపల్లిపై మాట్లాడే అర్హత బేగ్‌కు లేదని స్పష్టం చేస్తూ ఎన్టీఆర్ జిల్లా వైస్సార్సీపీ అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ కుమార్ మంగళవారం నాడు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,తెలుగుదేశం పార్టీ నేత ఎం.ఎస్. బేగ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.ప్రజా సమస్యలపై పోరాడుతుంటే దాన్ని నాటకాలనడం కూటమి నేతల అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు.?ధరల పెంపుపై నిలదీస్తే ఉలిక్కిపాటు ఎందుకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్,డీజిల్,నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతుంటే,ప్రజల పక్షాన వైఎస్సార్సీపీ మరియు మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ నిరసనలు తెలుపుతుంటే కూటమి నేతలకు ఎందుకు అంత ఉలిక్కిపాటు? కేంద్రంతో దోస్తీ గురించి మాట్లాడే బేగ్ ప్రస్తుతం కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండి,రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నది చంద్రబాబు నాయుడు గారు కాదా అని హరీష్ కుమార్ నిలదీశారు.?ఢిల్లీలో లొంగుబాటు ఆంధ్రాలో దోపిడీ నిజంగా రాష్ట్ర ప్రయోజనాలపై చిత్తశుద్ధి ఉంటే,కూటమికి చెందిన కేంద్ర మంత్రులు,ఎంపీలు ఢిల్లీలో పెరిగిన ధరలపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు.చంద్రబాబు గారు తన సొంత ప్రయోజనాల కోసం ఢిల్లీలో లొంగిపోయి,ఇక్కడ ఆంధ్రప్రదేశ్ ప్రజలపై పన్నుల భారం వేస్తూ దోపిడీ సాగిస్తున్నారన్నారు.ధరల పెరుగుదలను ప్రశ్నిస్తే తప్పుడు కూతలు కూయడం సిగ్గుచేటన్నారు.అసలైన ఊసరవెల్లి రాజకీయం ఎవరిది అధికారం కోసం నిన్నటివరకు బీజేపీని తిట్టి, ఈరోజు అదే బీజేపీ కాళ్లు పట్టుకుని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు గారిని చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందన్నారు. గతంలో మంత్రిగా ఉన్నప్పుడు పేర్ని నాని గారు చేసిన వ్యాఖ్యలను వక్రీకరించడం మానేసి, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఇంధన ధరలను తగ్గించి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.విచారణల పేరుతో బెదిరింపులా? మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ గారిపై విచారణలు జరిపిస్తామంటూ బేగ్ గారు "బాంబులు" పేల్చడం హాస్యాస్పదంగా ఉందన్నారు.గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో పశ్చిమ నియోజకవర్గం మరియు దేవాదాయ శాఖలో జరిగిన అభివృద్ధి కళ్లముందే కనిపిస్తోందని, తప్పుడు ప్రచారాలతో బురదజల్లాలని చూస్తే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలైనా ఒక్క హామీని నెరవేర్చకుండా,తమ ఉనికిని కాపాడుకోవడానికి రోడ్డెక్కుతోంది కూటమి నేతలేనని ఎద్దేవా చేశారు.హుందాతనం కూటమి నేతలకు అవసరం! మంత్రిగా ఎంతో హుందాగా పనిచేసిన వెలంపల్లి శ్రీనివాస్ గారి వ్యక్తిత్వాన్ని విమర్శించే స్థాయి ఎం.ఎస్. బేగ్‌కు లేదని హరీష్ కుమార్ స్పష్టం చేశారు.ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు కట్టిపెట్టి,పెరిగిన ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించకపోతే వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని కామరాజ్ హరీష్ కుమార్ హెచ్చరించారు.

హోటళ్లు,లాడ్జీల యాజమాన్యాలు అలర్ట్‌గా ఉండాలి: సిపి గౌస్ ఆలం

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

నకిలీ గుర్తింపు కార్డులతో తిరుగుతున్న అంతర్రాష్ట్ర దంతచోర దోపిడీ ముఠాలు.
రూమ్ ఇచ్చే ముందు క్షుణ్ణంగా తనిఖీ చేయకుంటే చట్టపరమైన చర్యలు తప్పవు.
కరీంనగర్‌లో విస్తృతంగా కొనసాగుతున్న నాకా బందీ 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్లు.స్థాయి అధికారితో పోలీసు ప్రత్యేక టీము ఏర్పాటు. లాడ్జి మరియు హోటల్స్ భద్రత ప్రమాణాలపై తనిఖీల చేసి పలు సూచనలు చేయనున్న పోలీసులు.
కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం. కరీంనగర్ నగరంలో ఇటీవల పీఎంజే జ్యువెలరీలో జరిగిన భారీ దోపిడీ ఉదంతాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హోటళ్లు,లాడ్జీల యజమానులు, నిర్వాహకులతో కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలునందు పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ. ఆయుధాలతో కూడిన ఓ అంతర్రాష్ట్ర దొంగల ముఠా నకిలీ ఆధార్ కార్డులు, తప్పుడు ఫోన్ నంబర్లు, తప్పుడు చిరునామాలు ఇచ్చి నగరంలోని పలు హోటళ్లలో దాదాపు రెండు నెలల పాటు బస చేసి, నిఘా రెక్కి నిర్వహించినట్లు పోలీసుల విచారణలో తేలిందన్నారు. ఈ నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతే ధ్యేయంగా పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా కఠినమైన మార్గదర్శకాలను జారీ చేస్తున్నామని తెలిపారు.
హోటళ్లు, లాడ్జీలకు ముఖ్య సూచనలు:ఖచ్చితమైన గుర్తింపు నిరూపణ హోటల్ లేదా లాడ్జీలలో రూములు కేటాయించే ముందు ప్రభుత్వ గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలి. కేవలం ఆధార్ కార్డులను గుడ్డిగా నమ్మకుండా,అందులోని ఫోటో,వయస్సు, చిరునామా అసలైనవా కాదా అని సరిచూసుకోవాలి. అవసరమైతే అదనపు గుర్తింపు కార్డులను అడగాలన్నారు.యాక్టివ్ మొబైల్ నంబర్ వెరిఫికేషన్: కస్టమర్లు ఇచ్చే మొబైల్ నంబర్ పనిచేస్తుందో లేదో క్రాస్-చెక్ చేసుకోవాలి. అది సదరు వ్యక్తి పేరు మీద ఉందో లేదో నిర్ధారించుకోవాలి. విదేశీయులు వస్తే నిబంధనల ప్రకారం తక్షణమే సమాచారం అందించాలి.
సీసీటీవీ నిఘా రికార్డుల నిర్వహణ. ప్రతి హోటల్‌లో హై-రెజల్యూషన్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి. కనీసం 90 రోజుల ఫుటేజీని భద్రపరచాలి.గెస్ట్ రిజిస్టర్, ఐడీ ప్రూఫ్స్, వాహనాల వివరాలు, చెక్-ఇన్ చెక్-అవుట్ సమయాలను డిజిటల్ రూపంలో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి.
అనుమానాస్పద కదలికలపై నిఘా,లగేజీ లేకుండా రూమ్ తీసుకునేవారు, ఆయుధాలు లేదా అనుమానాస్పద బ్యాగులతో వచ్చేవారు, సీసీ కెమెరాల ముందుకు రాకుండా తప్పించుకునే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలి. భారీ నగదు లావాదేవీలు చేసే వారి వివరాలను వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరవేయాలి.

మా చిన్నాయన రెడ్యం చిన్నపుల్లా రెడ్డి మృతికి రెడ్యం సోదరుల సంతాపం.

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

ఖాజీపేట మండలం, దుంపలగట్టు గ్రామానికి చెందిన మా చిన్నాయన రెడ్యం చిన్నపుల్లా రెడ్డి (65) తీవ్ర అనారోగ్యంతో తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. చిన్నపుల్లా రెడ్డి మృతదేహాన్ని స్వగ్రామం దుంపలగట్టు లోని వారి స్వగృహానికి తేవడం జరిగింది.వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి రెడ్యం లక్ష్మీ ప్రసన్న,వైయస్సార్ సిపి నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి రెడ్యం అరుణ దేవిలు మంగళవారం ఉదయం రెడ్యం చిన్నపుల్లా రెడ్డి మృతదేహంపై పూలమాలవేసి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తపరిచారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ధైర్యాన్ని, మనోనిబ్బరాన్ని ఇవ్వాలని ప్రార్థించినట్లు రెడ్యం సోదరులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నేతలు రెడ్యం నాగేశ్వర్ రెడ్డి, ఇండ్ల వెంకటరెడ్డి, మల్లెం వెంకటరామిరెడ్డి,రెడ్యం శ్రీనివాసుల రెడ్డి, తప్పేట కృష్ణారెడ్డి, టి.సి సుబ్బారెడ్డి, మున్నెల్లి సుబ్బరాయుడు, మున్నెల్లి వెంకటసుబ్బయ్య, తుమ్మల కృష్ణారెడ్డి, తుమ్మల రామాంజనేయులు రెడ్డి, ఇండ్ల సిద్ధార్థ రెడ్డి,రెడ్యం అభిలాష్ రెడ్డి, ఇండ్ల ప్రభాకర్ రెడ్డి,రెడ్యం అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

కడపలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీ నాగేంద్ర మాధవ్‌ను కలిసిన బద్వేల్ ఏఎంసీ చైర్‌పర్సన్ సుప్రజ!

ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల

శ్రేయస్సు కోసం మరింత కృషి చేయాలని నాగేంద్ర మాధవ్ పిలుపుసుప్రజ పనితీరుపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ప్రశంసల జల్లు
పండిట్ దీన్ దయాల్ ప్రశక్షణ కార్యక్రమంలో భాగంగా కడప నగరానికి విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీ నాగేంద్ర మాధవ్ గారిని బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుప్రజ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.
?ఈ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు అందుతున్న సేవలు, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆమె నాగేంద్ర మాధవ్ గారికి వివరించారు.
?రైతు శ్రేయస్సే ముఖ్యం : పీవీ నాగేంద్ర మాధవ్
?సుప్రజ గారి వివరణపై స్పందించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఆమె పనితీరును ప్రత్యేకంగా అభినందించారు. అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా, రైతు శ్రేయస్సు కోసం భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడుతూ, ఇంకా బాగా పనిచేయాలని ఆమెకు దిశానిర్దేశం చేశారు. చైర్‌పర్సన్‌గా రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు."రైతుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే నాయకులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది. సుప్రజ బద్వేల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలి."--- పీవీ నాగేంద్ర మాధవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుఈ సమావేశంలో పలువురు బీజేపీ ముఖ్య నేతలు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉదయం ప్రతినిధి. శ్రీశైలంవైఎస్ జగన్ సున్నిపెంట తీసుకొస్తానంటున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి సున్నిపెంటలో కాటేజ్ కి నోటీసులు అంటించారు ఆ కాటేజ్ లో ఉన్న వ్యక్తులను ఖాళీ చేయాలంటూ నోటీసులు ఇంటింటిఅట్టిచారు. శిల్పా చక్రపాణి రెడ్డి గారు ఎంతవరకైనా వెళ్తా మీకోసం సుప్రీంకోర్టు దాకా వెళ్తా . అంటున్నారు సున్నిపెంట ప్రజలు భయం ఆందోళనకు గురి కావద్దని అభయమిస్తున్నాడు. ఈ కార్యక్రమంలో ఎం ఏ రజాక్ సిహెచ్ పుల్లయ్య సున్నిపెంట నాయకులు శ్రీశైలం సోషల్ మీడియా ప్రెసిడెంట్ రాజేష్. కార్యకర్తలు మహిళా నాయకులు అందరూ పాల్గొన్నారు

రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మైదుకూరు ఎమ్మెల్యే రైతుల కోసం మరో ముందడుగు..

మైదుకూరు ఉదయం ప్రతినిధి

రైతుల పక్షపాతి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ రైతుల కోసం మరో ముందడుగు వేశారు అనడంలో అతిశయోక్తి లేదు.రైతుల సంక్షేమానికి కీలక పాత్ర పోషిస్తున్న సహకార సంఘాల బలోపేతానికి చర్యలు చేపట్టిన మైదుకూరు ఎమ్మెల్యే "పుట్టా సుధాకర్ యాదవ్".. అందులో భాగంగాగా రుణాలు తీసుకొని చెల్లించకుండా ఉన్న మొండి బకాయిలను వసూలు చేసేందుకు చర్యలు చేపట్టాలని సొసైటీ చైర్మన్ లకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.. మైదుకూరు నియోజకవర్గంలో సహకార పరపతి సంఘాల్లో పెరుగుపోయిన సుమారు 48 కోట్ల రుణాలు వసూలు చేసేందుకు చర్యలు చేపట్టిన సిబ్బంది..కొత్తగా రైతులకు రుణాలు ఇచ్చేందుకు మొండి బకాయిలు తీవ్ర ప్రతిబంధకాలుగా తయారయ్యాయి అంటున్న నూతన చైర్మన్లు..మొండి బకాయిలు తో సహకార పరపతి సంఘాల్లో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి..జిల్లాలోనే మైదుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మొదటి స్థానంలో ఉన్నా కూడా ఆ సంఘానికి కూడా మొండి బకాయిలు తీవ్ర ఆర్థిక తిలోదకాలుగా క్రాప్ లోను ఒక రైతుకు అర్హతను బట్టి పదివేల నుండి మూడు లక్షలు వరకు ఇస్తారు..ఈ పంట రుణాలు సంవత్సరం లోపల కడితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏడు శాతం వడ్డీ రాయితీ ఇస్తుంది.. కేంద్రం నాలుగు శాతం రాష్ట్ర మూడు శాతం చెల్లిస్తుంది.. చెల్లించక పోవడం తో 13శాతం వడ్డీ చెల్లించాల్సి వస్తుంది..2019 సంవత్సరం నుండి నేటి వరకు రుణాలు తీసుకొని కట్టని వారు వందల సంఖ్యలో మైదుకూరు నియోజకవర్గం లో ఏర్పడ్డారు..2019 ఎన్నికల్లో రుణమాఫీ చేస్తారన్న పుకార్లు సైతం ఈ రుణాలు చెల్లించకపోవడానికి కారణంగా కూడా తెలుస్తోంది..దీర్ఘకాలిక రుణాలు మైదుకూరు నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు రైతులకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు అందించాయి..రుణాలు రైతులు చెల్లించక అపరాధ వడ్డీలతో రైతులు లక్షలాది రూపాయలు సంఘాలకు బాకీ పడ్డారు..ఈ విధానాలతో ప్రస్తుతం చిన్న సన్నకారు రైతుల లోన్లు తీసుకునేందుకు వెసులుబాటు లేకుండా పోయింది..ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల చైర్మన్ లు సిబ్బంది విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో సత్వర చర్యలు సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

జర్నలిజంలో 'కర్టెన్ రైజర్' అంటే తెలుసా..?

ఏసి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

ఏసిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ జర్నలిజం ప్రపంచంలో ప్రతి వార్త ఒక సంఘటనను చెబితే "కర్టెన్ రైజర్" మాత్రం జరగబోయే సంఘటన వెనుక కథను ముందుగానే ప్రజలకు పరిచయం చేస్తుంది.ఒక నాటకం ప్రారంభానికి ముందు తెర పైకెళ్లే క్షణం ఎలా ఆసక్తిని పెంచుతుందో అలాగే జర్నలిజంలో "కర్టెన్ రైజర్" న్యూస్ కూడా రాబోయే పరిణామాలపై ప్రజల్లో అవగాహన, ఆసక్తి, అంచనాలను పెంచే ప్రత్యేక కథనం:
ఇది కేవలం రేపు ఈ కార్యక్రమం జరుగుతుంది అనే సమాచారం కాదు. ఆ కార్యక్రమం ఎందుకు ముఖ్యమైంది..దాని ప్రభావం ఏమిటి..అందులో కీలక అంశాలు ఏవి..ప్రజలు ఏమి ఆశించాలి?అనే విషయాలను విశ్లేషణాత్మకంగా చెప్పే ముందస్తు జర్నలిస్టిక్ కథనం.
కర్టెన్ రైజర్ అంటే ఏమిటి,
జర్నలిజంలో "కర్టెన్ రైజర్" అనేది జరగబోయే ముఖ్యమైన సంఘటన, సమావేశం,ఎన్నిక,ఉత్సవం, సినిమా విడుదల, బడ్జెట్, క్రీడా పోటీ, ప్రభుత్వ నిర్ణయం వంటి అంశాలపై అవి జరగబోయే ముందుగానే ఇచ్చే విశ్లేషణాత్మక ప్రివ్యూ కథనం.
ఉదాహరణకు:పార్లమెంట్ సమావేశాలు ప్రారంభానికి ముందు,రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టే రోజు ముందు,
ఎన్నికలు, పోలింగ్‌కు ముందు,
పెద్ద సినిమాల విడుదలకు ముందు,
అంతర్జాతీయ సదస్సులు, క్రీడా టోర్నీలు ప్రారంభానికి ముందువాటికి సంబంధించిన నేపథ్యం, ప్రధాన అంశాలు, అంచనాలు, ప్రభావాలను వివరించే కథనమే "కర్టెన్ రైజర్".ఇది సాధారణ వార్త కంటే లోతైనది.ఇందులో జర్నలిస్టు పరిశోధన,విశ్లేషణ,భవిష్యత్ అంచనా,ప్రజా ప్రయోజనం అన్నీ కలిసివుంటాయి.
ప్రింట్ మీడియాలో కర్టెన్ రైజర్ ఎలా ఉంటుంది.
పత్రికల్లో "కర్టెన్ రైజర్" కథనాలకు ఒక ప్రత్యేక స్థానం ఉండేది. ముఖ్యం గా ఆదివారం అనుబంధాలు,ఫ్రంట్ పేజ్ యాంకర్ కథనాలు,ప్రత్యేక విశ్లేషణ కాలమ్స్ రూపంలో ఇవి కనిపించేవి.
ప్రింట్ మీడియాలో ముఖ్య లక్షణాలు:
సంఘటన నేపథ్యంపై లోతైన విశ్లేషణ.
గత చరిత్ర, గణాంకాలు
నిపుణుల అభిప్రాయాలు.
ప్రజలపై ప్రభావం"ఏం జరగవచ్చు
అనే అంచనాలు ఉదాహరణకు బడ్జెట్ ముందు ఈసారి రైతులకు ఏమి దక్కొచ్చు..పెట్రోల్ ధరలపై ప్రభావం ఉంటుందా, ఉద్యోగులకు పన్ను రాయితీలు వస్తాయా అనే కోణాల్లో కథనం సిద్ధమవుతుంది. ప్రింట్ మీడియాలో "కర్టెన్ రైజర్" కథనాలు చదివే పాఠకుడికి పూర్తి దృశ్యం కనిపించేలా ఉండేది. ఒక రకంగా అది సమాచార మార్గదర్శి లా పనిచేసేది.. ఏసి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

బడి పిలుస్తోంది కార్యక్రమం

ఉదయం న్యూస్ -చాగలమర్రి

చాగలమర్రిలోని గుంత పాలెం వీధి నందు పి ఆర్ టి యు మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల వారి ఆధ్వర్యంలో బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని వారికి ఉచితంగా ఆంగ్ల విద్యా , ఉచిత పుస్తకాలు, ఉచిత యూనిఫాంలు, మధ్యాహ్నం ఉచిత భోజన సౌకర్యం వంటి వాటి గురించి తెలియజేస్తూ పిల్లల పేర్లు నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి న్యామతుల్లా, పిఆర్టియు రాష్ట్ర కౌన్సిలర్ బి రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయులు మస్తాన్, లక్ష్మయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

మైదుకూరులో స్వర్ణకారుల సంఘం నిరసన

మైదుకూరు ఉదయం ప్రతినిధి

ఏడాది పాటు బంగారు కొనుగోలు చేయవద్దన్న ప్రధాని వ్యాఖలపై మైదుకూరు స్వర్ణకారుల సంఘము అధ్యక్షుడు దొంతు వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో నిరసన..ఎవరూ కొనక పోతే మా జీవనోపాధి ఏమిటని ప్రశ్నిస్తు స్వర్ణ కారులు ర్యాలీ. .మైదుకూరు పరిధిలో తమ దుకాణాలను మూసివేసి ఆందోళనలో పాల్గొన్న స్వర్ణకారులు..స్వర్ణ కారు ల ఉపాధికి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న స్వర్ణ కారులు..పని లేకపోతే వేలాది మంది రోడ్డున పడతామని జీవనోపాధి ఉండదని ఆవేదన..ఇప్పటికే బంగారం ధరలు పెరగడంతో పనులు లేక అల్లాడుతున్నామని ఆవేదనవ్యక్తం చేస్తున్నా స్వర్ణ కారులు..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వర్ణ కారులను ఆదుకోవాలని డిమాండ్ మిట్ట జ్యువలర్స్ సురేష్, కోటా జ్యువలర్స్ సంజీవరాయుడు,కిరణ్ జమాల్, బాషా తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బతగిలి స్పృహతప్పి పడిపోయిన ఉపాధి కూలి.

(అరకులోయ ఉదయం న్యూస్)

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం బస్కి పంచాయితీ కొర్రగుడ గ్రామానికి చెందిన కొర్రా.నీలయ్య మంగళవారం మధ్యాహ్నం 12గంటలకు ఉపాధి హామీ పనిచేస్తూ విపరీతంగా ఎండ కాయడంతో స్పృహ తప్పి పడిపోయారు.పక్కన మిగత కూలీలు ఉండి సమయానికి నీళ్లు తాగించడం వలన ప్రాణాపాయం తప్పిందని కూలీలు కొర్ర.లక్ష్మణ్, సమర్ది. దామోదర్ తిలిపారు.
కావున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పని ప్రదేశంలో టెంటు, మంచినీరు ప్రధమచికిత్స పెట్టె తదితర సామాగ్రి సరఫరా చేయాలనీ, అలాగే ముఖహాజరు వ్యవస్థను రద్దుచేయాలనీ కూలీలు కోరుతున్నారు.

విద్యార్థుల భద్రతకు తుగ్గలి ఎస్సై చొరవ

రోడ్డుపై స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు.

తుగ్గలి:ఉదయం న్యూస్:

విద్యార్థుల భద్రత దృష్ట్యా తుగ్గలి ఎస్సై నరేష్ స్థానిక ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయించారు.మంగళవారం రోజున మంత్రాలయం--గుత్తి ప్రధాన రహదారిపై వాహనాల వేగ నియంత్రణలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో స్పీట్ బ్రేకర్లను వేయించారు.పాఠశాల సమీపంలో వాహనాలు అతివేగంగా వెళ్లకుండా ప్రమాదాలను నివారించడానికి స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసినట్లు తుగ్గలి ఎస్సై నరేష్ తెలియజేశారు.మంగళవారం ఎస్సై నరేష్ స్వయంగా పర్యవేక్షిస్తూ రోడ్ రోలర్ సహాయంతో తారు మిశ్రమాన్ని ఉపయోగించి స్పీడ్ బ్రేకర్లు వేయించారు.వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని సూచించారు.వాహనదారులు వేగాన్ని తగ్గించి వెళ్లడం ద్వారా, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని తుగ్గలి ఎస్సై నరేష్ తెలియజేశారు.తుగ్గలి ఎస్సై నరేష్ ప్రత్యేక చొరవ చూపించి ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు వేయించడం ద్వారా పలువురు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య.

ఉదయం న్యూస్ రుద్రవరం.

మండల కేంద్రం రుద్రవరంలో మంగళవారం 'బడి పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుపేటలో విద్యార్థుల చేరికలపై ఉపాధ్యాయులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రహిమాన్ మాట్లాడుతూ... "5 సంవత్సరాలు నిండిన ప్రతి బిడ్డను ప్రభుత్వ బడిలో చేర్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. బడి వయసు పిల్లలెవరూ బడికి దూరం కాకూడదని ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పుస్తకాలు, యూనిఫార్ములు, షూస్, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం మరియు డిజిటల్ బోధన వంటి అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయని, ప్రైవేట్‌కు దీటుగా లభిస్తున్న ఈ నాణ్యమైన విద్యను తల్లిదండ్రులంతా సద్వినియోగం చేసుకొని, తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగవీణ, ఎంపీడీఓ ఎన్. భాగ్యలక్ష్మి, ఎంఈఓ-× ఎం. వెంకటస్వామి రెడ్డి, ఎంఈఓ-×× ఎన్. లక్ష్మి, హెచ్ఎం ఎన్. వెంకటరమణ, ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాతంశెట్టి సూర్యచంద్రపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి

గోకవరం మండలం.ఉదయం న్యూస్

టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ పర్యటన భాగంగా బూరుగుపూడిలో దళిత నాయకుడు మురా సత్తిబాబు ప్రసారం చేస్తుండగా ఓర్వలేని పాతం శెట్టి సూర్యచంద్ర కక్షపూరితంగా దాడి చేశాడని, చెప్పుతో కొట్టి, కులం పేరుతో బహిరంగంగా దూషించాడని అందుకు పాతంశెట్టిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని దళిత నాయకులు, గోకవరం మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు స్థానిక టిడిపి కార్యాలయం నందు భరత్ మీడియా సమావేశం నిర్వహించి, పాతం శెట్టి ఆగడాలను ఎండగట్టారు. అగ్రకుల అహంకారానికి ఇది పరాకాష్టని, రాజ్యాంగ స్ఫూర్తికి, సామాజిక న్యాయానికి వ్యతిరేకమని భరత్ అన్నారు. మంత్రి నారా లోకేష్ పర్యటన విజయవంతం అయితే జగ్గంపేట సస్యశ్యామలంగా మారుతుందని , అందుకునే పాతం శెట్టి ఓర్వలేక టిడిపిని, స్థానిక ఎమ్మెల్యేను అగౌరవపరిచే విధంగా ప్రవర్తించడం జరిగిందన్నారు. నిందితుడు పాతంశెట్టి సూర్యచంద్రను 24 గంటల్లో అరెస్టు చేయాలని,బాధితుడికి రక్షణ మురా సత్తిబాబుకు పోలీసు రక్షణ కల్పించి, చట్ట ప్రకారం నష్టపరిహారం అందేలా చూడాలని భరత్ డిమాండ్ చేశారు. 48 గంటల్లో నిందితుడిని అరెస్టు చేయకపోతే, జిల్లా వ్యాప్తంగా దళిత సంఘాలు రోడ్లపైకి వస్తాయని భరత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ పిట్ట అరుణ్ కుమార్, పల్ల నరేష్, గునిపే భీమరాజు, జక్కల చిన్ని, చీకట్ల శ్రీను,మోటపర్తి ఆనంద్,ఆకాశపు కిరణ్, కొల్లపు చంటి, గునిపే భాను, కడుగుల వెంకటరమణ, ఉల్లి బంగారయ్య,నరిసెట్టి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

దూరదర్శిని సినిమా పల్లెటూరి పరిమళం

రాయచోటి, మే 19:(ఉదయం ప్రతినిధి)

దూరదర్శిని సినిమా సరికొత్త కథ తో అహ్లాదంగా నవ్వులు పండించే పల్లెటూరి పరిమళమని చిత్ర హీరో బొజ్జ సువిక్షిత్ రెడ్డి అన్నారు. మంగళవారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో చిత్రం హీరో హీరోయిన్లతో పాటు యూనిట్ సభ్యులు చిత్ర ప్రదర్శన చేసి సందడి చేశారు. ఈ సందర్భంగా హీరో హీరోయిన్లు మాట్లాడుతూ దూరదర్శిని పల్లెటూరి జ్ఞాపకాలతో సరికొత్త వినోదం పంచిందన్నారు.వినోదానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన గ్రామీణ నేపథ్య కథలు తెలుగు ప్రేక్షకులకు ఎప్పుడూ ఇష్టమే. అదే కోవలో పక్కా పల్లెటూరి సామాజిక అంశాలతో, నవ్వులు పూయించే పాత్రలతో 'దూరదర్శిని ప్రేక్షకులను అలరిస్తుంద నితెలిపారు
మన ఊరి కథ.. మనందరి వ్యథ.. నవ్వుల జాతర – అదే 'దూరదర్శిని.వినోదానికి కొత్త కిటికీ..''అచ్చమైన పల్లెటూరి పరిమళం..ఈ 'దూరదర్శినిలిసినిమాను ఆదరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలులి తెలిపారు చిత్ర బృందాన్ని లయన్స్ క్లబ్ రిజినల్ చైర్మన్ షేక్ మహమ్మద్‌లి శాలువులతో సత్కరించి సన్మానించారు

నేటి యాంత్రిక జీవనంలో కాసేపు మన మూలాలను గుర్తు చేసుకుంటూ, హాయిగా నవ్వుకోవాలనుకునే ప్రతి ఒక్కరూ చూడాల్సిన సినిమా ఇది. ముఖ్యంగా యువతకు తమ తల్లిదండ్రుల కాలం నాటి పరిస్థితులు ఎలా ఉండేవో తెలుసుకోవడానికి 'దూరదర్శిని' ఒక చక్కని మార్గం అని అన్నారు ఆ చిత్రం హీరో బొజ్జ సువిక్షత్ రెడ్డి,లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ షేక్ మహమ్మద్ ,దేసిరెడ్డి ప్రతాప్ రెడ్డి .అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రసాద్ హాల్ నందు ప్రేక్షకులతో కలిసి చిత్ర బృందం సందడి చేశారు.చిత్ర బృందానికి అయన అభిమానులు బాణాసంచాలు పేలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు.హీరో తో ఫోటోలు దిగేందుకు పిల్లలు పెద్దలు ఉత్సాహం చూపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 90ల నాటి స్వచ్ఛమైన పల్లెటూరి ప్రేమకథ ను నేటి ఆధునిక కాలంలో కూడా అలనాటి జ్ఞాపకాలను, పల్లెటూరి స్వచ్ఛతను వెండితెరపై చూడాలని ప్రేక్షకులు కోరుకుంటారు. అటువంటి ఒక వింటేజ్ ఫీల్ గుడ్ ఎమోషనల్ డ్రామానే 'దూరదర్శిని'. రూపొందించమన్నారు.90వ దశకంలో గోదావరి జిల్లాల నేపథ్యంలో ఈ సినిమా సాగుతుంది. 'మట్టపరు' అనే ఒక అందమైన గ్రామంలో కులమతాలకు అతీతంగా ఊరి జనం ఎలా కలిసిమెలిసి ఉండేవారో ఈ సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించామన్నారు.కేవలం ప్రేమ మాత్రమే కాకుండా, చదువు ప్రాముఖ్యత మరియు తల్లిదండ్రుల అనురాగం ఎంత గొప్పదో తెలిపే సందేశం ఈ చిత్రంలో ఉందన్నారు.అప్పటి కాలం నాటి రేడియోలు, సైకిల్ ప్రయాణాలు మరియు మొదటిసారి గ్రామంలోకి 'దూరదర్శని' (ఎ) వచ్చినప్పుడు కలిగే ఉత్సాహం ప్రేక్షకులను మళ్ళీ పాత రోజుల్లోకి తీసుకెళ్తుందన్నారు. హీరో హీరోయిన్లతో పాటు కమెడియన్ భద్రం, లావణ్య రెడ్డి తమ నటనతో ప్రేక్షకులను ఎంతో అక్కట్టుకున్నయన్నారు. కార్తికేయ కొమ్మి పల్లెటూరి వాతావరణాన్ని, ఎమోషన్స్‌ను చాలా సహజంగా తెరకెక్కించారని, వారాహ మూవీ మేకర్స్ పతాకంపై జయ శంకర్ రెడ్డి.ఎం, పాటిమీది సంతోష్ ఈ చిత్రాన్ని నిర్మించి నట్లు గుర్తు చేశారు.గోదావరి జిల్లాల పచ్చదనం, నాటి ఇళ్ళు మరియు మనుషుల స్వచ్ఛత సినిమాకు ప్రధాన బలమని,"మీ చిన్ననాటి జ్ఞాపకాలను పలకరించే మధుర కావ్యం... మన 'దూరదర్శని'!" అని అన్నారు.భవిష్యత్తులో కుడా మంచి మంచి సినిమాలు తీయాలని వారు ఆకాక్షించారు..

దూరదర్శని సినిమా వివరాలను తెలుపుతున్న హీరో సువిక్షిత్ రెడ్డి

రుద్రవరంలో నేడు మెడికల్ షాపుల బంద్!

ఫోటో రైట్ అప్... రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న మెడికల్ షాప్ యజమానులు.

ఉదయం న్యూస్ రుద్రవరం.

ఆల్ ఇండియా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ పిలుపు మేరకు నేడు (మే 20) నిర్వహించబోయే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా రుద్రవరం మండలంలోని మెడికల్ షాపుల యజమానులు బంద్‌కు పిలుపునిచ్చారు. ఆన్‌లైన్ మందుల అమ్మకాలను, కార్పొరేట్ సంస్థల భారీ డిస్కౌంట్లను నిలిపివేయాలని, అలాగే నకిలీ మందుల అమ్మకాలను పూర్తిగా అరికట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు మండల మెడికల్ షాపుల యజమానులు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ నాగ శేషయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ యజమానులు టంగుటూరు శ్రీను, గుండా వీరయ్య, పెరుమాళ్ళ వెంకట సుబ్రమణ్యం, రాచమడుగు సతీష్, ఎండ్రపల్లి ప్రభాకర్, పవన్ తదితర మెడికల్ షాపుల యజమానులు పాల్గొన్నారు. సమ్మె కారణంగా రోగులకు కలిగే అసౌకర్యానికి తాము విచారిస్తున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

పేదల పెన్నిధి పుచ్చలపల్లి సుందరయ్యకు మండల కేంద్రంలో ఘన నివాళులు

తుగ్గలి:ఉదయం న్యూస్:

పేదల పెన్నిధి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.మంగళవారం రోజున సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి శ్రీ రాములు మాట్లాడుతూ ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట సారధి సుందరయ్య తన ఆస్తిని పార్టీకి ఇచ్చేసి,చివరి వరకు నిరాడంబరంగా జీవించారని, భూస్వామ్య,పెట్టుబడిదారీ దోపిడీకి వ్యతిరేకంగా రైతు కూలీలను సంఘటితపరిచిన మహానేత అని ఆయన ఆశయ సాధన కోసం యువత నడుం బిగించాలని ఆయన తెలియజేశారు.దేశంలో సిపిఎం పార్టీ తరపున పట్టుదలతో పనిచేసి ఎంతోమంది ప్రజలను సిపిఎం పార్టీ వైపు మల్లెలా కృషి చేశారని ఆయన తెలియజేశారు.ఆయన సేవలకు గాను సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శిగా మూడుసార్లు ఎన్నికై ఎంతోమంది బడుగు బలహీన వర్గాల ప్రజలకు, రైతులకు మంచి సేవలు అందించి గుర్తింపును పొందారని మండల కార్యదర్శి శ్రీరాములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అనుబంధ సంఘాల మండల కమిటీ నాయకులు రంగస్వామి,సూర్య నారాయణ రెడ్డి,సుధాకర్,ప్రసాద్, దేవదాసు,రైతు సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కోటపాడు గ్రామంలో బీసీ ఇందిరమ్మకు పూలతో ఘన స్వాగతం...

కొలిమిగుండ్ల మే 19 ఉదయం న్యూస్

కొలిమిగుండ్ల మండలం కోటపాడు గ్రామంలో ఇవాళ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మకు స్థానిక మహిళలు పూలతో ఘనస్వాగతం పలికారు. గ్రామ టిడిపి నాయకులు కోటపాడు శివరామిరెడ్డి, కోటపాడు మూల శివారెడ్డి, సూరి, వెంకటేష్ ఆహ్వానం మేరకు బీసీ ఇందిరమ్మ గంగమ్మ జాతరలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆమె గంగమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వర్ రెడ్డి, అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఐ. ఉగ్రసేనారెడ్డి, సంజామల మండల టిడిపి నాయకుడు గిద్దలూరు బివి. ప్రతాప్ రెడ్డి, శంకర్ రెడ్డి, కమ్మవారి పల్లె వెంకటేశ్వరరావు, ఇటిక్యాల శివారెడ్డి, గొంగటి హుస్సేన్ రెడ్డి, అంబటి వివేకానంద రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ మండలం లో నిర్వహించిన బడి పిలుస్తోంది కార్యక్రమం

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ

ఆళ్ళగడ్డ మండలంలో నిర్వహించిన "బడిపిలుస్తోంది" కార్యక్రమంలో భాగంగా ఆళ్ళగడ్డ మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీహరిగోపాల్, తహసిల్దార్ ,ఎంపీడీఓ , ఎంఈఓ, ఐసిడిఎస్ సూపర్వైజర్స్, హెడ్‌మాస్టర్లు, ఉపాధ్యాయులు మరియు సీఆర్పీలు పాల్గొని 5ం వయస్సు గల పిల్లల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలను గురించి వివరించారు.ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, షూస్, రుచికరమైన మధ్యాహ్న భోజనం, డిజిటల్ బోధన, నాణ్యమైన విద్య మరియు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల సేవల గురించి అవగాహన కల్పిస్తూ ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది.అలాగే 5ం వయస్సు గల కొంతమంది పిల్లలను వారి తల్లిదండ్రులతో కలిసి పాఠశాలలకు తీసుకువచ్చి, ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యత మరియు విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించి మోటివేషన్ ఇవ్వడం జరిగింది.మరియు గ్రామస్థులు సానుకూలంగా స్పందించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం జరిగింది.

పల్నాడులో వరుస చోరీల ముఠా గుట్టురట్టు రూ. 8 లక్షల ఆభరణాల స్వాధీనం!

దాచేపల్లి, ఉదయం న్యూస్, మే 19 :

పల్నాడు ప్రాంతంలో వరుస దొంగతనాలతో ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్న ముగ్గురు సభ్యుల అంతర్జిల్లా దొంగల ముఠాను పోలీసులు ఎట్టకేలకు ఆటకట్టించారు. దాచేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గురజాల డీఎస్పీ ఉమామహేశ్వరరావు, సీఐ రాజేశ్‌తో కలిసి ఈ సంచలన వివరాలను వెల్లడించారు. జైలులోనే ఒకరికొకరు పరిచయమై, బయటకు వచ్చిన తర్వాత ముఠాగా ఏర్పడి వీరు ఈ వరుస చోరీలకు తెగబడ్డారని డీఎస్పీ తెలిపారు. నిందితుల నుంచి సుమారు రూ. 8 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని, ఈ కేసులో పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశామని ఆయన స్పష్టం చేశారు.

విద్యార్థులకు యూనిఫాం దుస్తుల క్లాత్ మంజూరు.

ఉదయం న్యూస్ రుద్రవరం.

మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందజేసే ఉచిత యూనిఫాం దుస్తులు క్లాత్ మండల స్టాక్ పాయింట్‌కు చేరుకున్నట్లు మండల విద్యాశాఖాధికారులు వెంకటస్వామి రెడ్డి మరియు లక్ష్మీ లు తెలిపారు. నూతన విద్యా సంవత్సరానికి గానూ మండలంలోని 2,018 మంది బాలురు, 2,315 మంది బాలికలు.. మొత్తం 4,333 మంది విద్యార్థులకు ఈ దుస్తులు మంజూరయ్యాయని, ఇందులో భాగంగా ప్రతి విద్యార్థికి మూడు జతల చొప్పున యూనిఫాం క్లాత్‌ను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం స్టాక్ పాయింట్‌కు చేరుకున్న ఈ దుస్తులను త్వరలోనే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ద్వారా విద్యార్థులందరికీ సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖాధికారులు తెలిపారు.

మంత్రి లోకేష్ ను కలిసిన ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మే 19 :

మంగళవారం ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ ని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్ కి యరపతినేని శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. అనంతరం గురజాల నియోజకవర్గంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ లో ఉన్న పలు పనులు, తాజా రాజకీయ పరిణామాలపై ఇరువురు చర్చించుకున్నారు.

కోటపాడు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పర్యటించారు...

కొలిమిగుండ్ల మే 19 ఉదయం న్యూస్

కొలిమిగుండ్ల మండలంలోని కోటపాడు గ్రామంలో ఇవాళ బనగానపల్లె వైసిపి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పర్యటించారు. గ్రామానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కి స్థానిక వైసీపీ నాయకులు మూల ఈశ్వర్ రెడ్డి, రామసుబ్బయ్య కలిసి పూలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గంగమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పెరిగిన డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గించండి

కూటమి ప్రభుత్వంపై నిప్పుల చెలరేగిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి

రంపచోడవరం మండలం.ఉదయం న్యూస్

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆధ్వర్యంలో పెరిగిన పెట్రోలు డీజిల్ ధరలు తక్షణమే తగ్గించాలని అంబేద్కర్ నుండి సబ్ కలెక్టరు ఆఫీస్ వరకు నడుచుకుంటూ ర్యాలీ నిర్వహించారు. సబ్ కలెక్టర్ ఆఫీస్ లో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అమలు చేయడానికి సాధ్యంగాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెట్రోల్ డీజిల్ రేట్లు భారీగా పెరుగుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా సమస్యలు గాలికి వదిలేసారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

మారెమ్మ తల్లిని దర్శించుకున్న టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి...

కొలిమిగుండ్ల మే 19 ఉదయం న్యూస్

కొలిమిగుండ్ల మండలం ఎర్రగుడి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు రాజగోపాల్ ఆహ్వానం మేరకు కంబాల దీన్నే గ్రామంలో నిర్వహించిన శ్రీ దండు మారెమ్మ తల్లి మొక్కుబడి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మూలే రామేశ్వర్ రెడ్డి తో పాటు నంద్యాల రామేశ్వర్ రెడ్డి, గొంగటి హుస్సేన్ రెడ్డి, అంబటి వివేకానంద రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

డ్రగ్స్ వద్దు ... జీవితం ముద్దు

యువతకు తుగ్గలి,జొన్నగిరి, మద్దికేర ఎస్సైలు అవగాహన.

తుగ్గలి/మద్దికేర:ఉదయం న్యూస్:

డ్రగ్స్ వద్దని ఉన్న ఒక జీవితమే ముద్దు అని తుగ్గలి ఎస్సై నరేష్,జొన్నగిరి ఎస్ఐ ఎన్. సి మల్లికార్జున,మద్దికేర ఎస్సై హరిత లు యువతకు పిలుపునిచ్చారు.కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య, పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్ సూచనలతో మంగళవారం రోజున తుగ్గలి,మద్దికేర మండలాలలో విస్తృత అవగాహన కార్యక్రమాలను వారు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సైలు తమ పోలీస్ స్టేషన్ నందు వేరువేరుగా మాట్లాడుతూ గంజాయి,ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఆరోగ్యం పూర్తిగా దెబ్బతినడంతో పాటు కిడ్నీ, లివర్,గుండె సంబంధిత వ్యాధుల బారిన పడతారని తెలిపారు.మత్తు కోసం దొంగతనాలు,నేరాలకు పాల్పడి కుటుంబానికి,సమాజానికి చెడ్డపేరు తెస్తారని హెచ్చరించారు.ఒకసారి మత్తు పదార్థాలకు అలవాటు పడితే బయటపడడం కష్టమని,కాబట్టి అసలు జోలికే వెళ్లవద్దని యువతకు సూచించారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని కోరారు.మీ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నా, వినియోగిస్తున్నా వెంటనే డయల్ 100 లేదా 1972 యాంటీ డ్రగ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తి గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.

వెంకటాపురం జోరుగా మట్టి తొలకలు

చెరువును తవ్వి నల్లమట్టి తరలింపు కన్నెత్తి చూడని రెవెన్యూ ఇరిగేషన్ శాఖ అధికారులు

గోకవరం మండలం. ఉదయం న్యూస్

మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా వెంకటాపురం చెరువు నల్ల మట్టి తరలిస్తున్నారు . జెసిపిలతో చెరువుని తవ్వి అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. గత రెండు నెలలుగా అక్రమ మట్టి తరలింపులు జరుగుతున్నాయి. ఇంత అక్రమ మట్టి తరలించిపోతున్న ఇరిగేషన్ శాఖ రెవిన్యూ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం కోస మెరుపు. తూతూ మంత్రంగా పరిమిషన్ లు తీసుకొని అక్రమంగా ఇటుక బట్టీలకు మట్టి అమ్ముకుంటున్నారు. అక్రమంగా లక్షలు మట్టి అమ్ముకుంటున్న స్థానిక ప్రజాప్రతినిధులు గాని ప్రభుత్వ అధికారులు కానీ స్పందించకపోవడం గమనహారం. అక్రమ మట్టి తరలింపులు ఎనకాల బడా బాబులు హస్తం ఉన్నట్లు కూడా ప్రసారం జోరుగా సాగుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మట్టి మాఫియా రెచ్చిపోతుందని గుసగుసలు జోరుగా వినిపిస్తున్నాయి. చెరువును చూస్తే అక్రమార్కులు కన్నేసి రైతుల పేరు మీద తూత్ మంత్రంగా పర్మిషన్ తెచ్చుకొని అక్రమంగా మట్టి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్న అధికార పార్టీ యంత్రాంగం మాట పక్కన పెడితే ప్రతిపక్షం కూడా నోరు ఎత్తకపోవడం పలు అనుమానాలు తావిస్తోంది. ఇప్పటికైనా సంబంధించిన శాఖ అధికారుల స్పందించి వెంకటాపురం చెరువు తవ్వి అక్రమంగా నల్ల మట్టి తరలిస్తున్న వారు పైన చర్యలు తీసుకుని అక్రమ మట్టి అడ్డుకట్టు వేయాలని పరువురు కోరుతున్నారు

ధాన్యం తరలింపు అన్ లోడింగ్ లో మరింత వేగం పెంచాలి: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్

ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలింపు రైస్ మిల్లులు, గోదాముల్లో అన్ లోడింగ్ లో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం తరలింపు, అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ, రైతులు, హమాలీలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై మంగళవారం ఉదయం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పౌర సరఫరాల, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా ఇతర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులు, గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు.

కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలను ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు సమాకూర్చాలని స్పష్టం చేశారు.

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్ కోసం, మిల్లులు, అపరల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల సంఖ్యను మరింత పెంచాలని సూచించారు.

ఎండ తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాల్లో రైతులు, హమాలీలు అలాగే అన్ లోడింగ్ చేసే మిల్లులు, గోదాముల్లో హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని,తాగు నీరు,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని సూచించారు. ఇంకా జిల్లాలో ఉన్న గోదాములను ధాన్యం అన్ లోడింగ్ చేసేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు.

రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ జాప్యం చేయవద్దని డీఆర్డీఓ,డీసీఓ, ఏపీ మెప్మా, ఇతర అధికారులను ఆదేశించారు. ఆయా మండలాలకు చెందిన సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత శాఖల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు తప్పనిసరిగా తనిఖీలు చేస్తూ సూచనలు చేయాలని సూచించారు.

సగిలేరు డ్యాం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం కూలీల బొలెరో వాహనం మోటార్ సైకిల్ డీకొన్నాయి..వ్యక్తి మృతి తూపల్లి గ్రామ నివాసి సాకం ఈశ్వర్ రెడ్డి 46 సంవత్సరాలు

పోరుమామిళ్ల- మైదుకూరు రోడ్డు పై ప్రమాదం వ్యక్తి మృతి

ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల (బి కోడూర్)

కోడూరు మండలం సగిలేరు డ్యాం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం ప్రమాదం జరిగినది ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు.కూలీల బొలెరో వాహనం మోటార్ సైకిల్ డీకొన్నాయి.. మృతి చెందిన వ్యక్తి బి కోడూరు మండలం తూపల్లి గ్రామ నివాసి సాకం ఈశ్వర్ రెడ్డి 46 సంవత్సరాలు. ఆ వ్యక్తి మృతితో గ్రామంలో విషాదఛాయాలు అలుముకున్నాయి ఆ వ్యక్తి కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి వారికి న్యాయం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు

భరోసా పార్టీ అధ్యక్షుడిపై ఉన్మాదుల అతి కిరాతక దాడిని ఖండించండీ.

సమగ్ర విచారణ జరిపించి దోషులను శిక్షించాలి.ఆదివాసీ గిరిజన సంఘం

(అరకులోయ ఉదయం న్యూస్)

అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రశాంతమైన స్వచ్ఛమైన ఆదివాసీ ప్రాంతం చింతపల్లిలో భరోసా పార్టి అధ్యక్షులు అభినయన్ దర్శన్ పై గుర్తుతెలియని దుండగులు,ఉన్మాదులు అతికిరాతకంగా దారుణంగా మరణ ఆయుధాలతో కాపుగాసి దాడి చెయ్యడం దుర్మార్గమని, ఈ ఘటను ఆదివాసీ గిరిజన సంఘం తీవ్రంగా ఖండించింది.

అరకులోయ గిరిజన సంఘం భవనంలో మీడియా సమావేశం ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, స్వచ్ఛమైన జీవనవిధానానికి విఘాతం కలిగించే విధంగా, ఏజెన్సీ ప్రాంతంలో ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడిపై పట్టపగలు నడిరోడ్డుపై గుర్తు తెలియని దుండగులు, ఉన్మాదులు దాడి చేయడం ప్రభుత్వ వైఫల్యం. కత్తులు కర్రలతో కిరాతకా దాడి చెయ్యడం హేమమైన చర్యని ఇది పథకం ప్రకారం జరిగిన హత్య యత్నం. ఇటువంటి భౌతిక దాడుల ఏజెన్సీ ప్రాంతం లో అశాంతిని సృష్టిస్తుంది. ఆదివాసీ ప్రజల్లో భయభ్రాంతులకు గురిచేస్తుంది. ఇటువంటి అరాచక సంస్కృతి ఏజెన్సీ ప్రాంతంలో లేదని, కొంతమంది వ్యక్తులు కావాలని ఏజెన్సీ ప్రాంతంలో ఇటువంటి ఘటనకు కారణం అవుతున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యల మీద బహిరంగంగా మాట్లాడుకునే హక్కు రాజ్యాంగం ప్రతి ఒక్కపరుడు ఇచ్చిందని వీటిని జీర్ణించుకోలేక ఇంటివటి ఘటనకు కొంతమంది పూనుకుంటున్నారు.

ప్రకృతి ఆరాధకులైన ఆదివాసులను కొన్ని వర్గాల వారు తమ ఆధిపత్యం కోసం అనేక ప్రయత్నాలు చేస్తూ ఆదివాసీ ప్రజలపై తమ మతం రంగు పూస్తున్నారు. బలవంతం రుద్దుతున్నారు. భరోసా పార్టీ అధ్యక్షులు అభినయన్ దర్శన్ పై దాడి చేసిన వారిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ దాడి పై సమగ్ర సమాచారాన్ని ప్రజలకే ప్రభుత్వం తెలియజేయాలని కానీ ప్రభుత్వ ఇప్పటికే వీటిని పక్క దారి పట్టించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఇటువంటి చర్యలకు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు ఖండించాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటన పునరుద్దరణ కాకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షణ కోసం ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోకపోవడం వల్ల ఆదివాసీ ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు కావాలనే మతం పేరుతో ఆదివాసులను రెచ్చగొడుతున్నారని .ప్రభుత్వం వాటిని నివారించవలసిన బాధ్యత ఉందన్నారు,ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి గత్తుం బుజ్జిబాబు, పాంగి నానిబాబు తదితరులు పాల్గొన్నారు

దేవుడి ఉత్సవాలపై ఆంక్షల పర్వం.. బోడపాడులో భక్తుల ఆవేదన!

హాజరైన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి,జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

బ్రహ్మంగారి మఠం ఉదయం ప్రతినిధి

వైఎస్సార్ జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం బోడపాడు గ్రామంలో ఆధ్యాత్మికత ఉట్టిపడాల్సిన వేళ.. ఆంక్షల నీడలు అలుముకోవడం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఎంతో చరిత్ర కలిగిన ఆంజనేయ స్వామి ఆలయ హనుమాన్ జయంతి ఉత్సవాలను సాఫీగా జరగకుండా, అడుగడుగునా ఆటంకాలు సృష్టించడంపై బోడపాడు గ్రామ మహిళలు, యువత, మరియు భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భక్తిభావంతో నిర్వహించుకునే దేవుడి కార్యక్రమాల్లో కూడా ఈ స్థాయి రాజకీయాలు ఏంటని స్థానికులు బాహాటంగానే ప్రశ్నిస్తున్నారు.నిజానికి, గ్రామీణ ప్రాంతాల్లో ఏటా జరిగే ఆలయ ఉత్సవాలు గ్రామస్తులందరి సమిష్టి వేడుకలు. కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పాల్గొనే పండుగలు ఇవి.

అలాంటిది, హనుమాన్ జయంతిని పురస్కరించుకుని బోడపాడు భక్తులు ఎంతో ఇష్టంగా ఏర్పాటు చేసుకున్న ఉత్సవాల కార్యక్రమాలను సైతం యంత్రాంగం అడుగడుగునా అడ్డుకోవడం నిజంగా విచారకరం. దేవుడి సన్నిధిలో భక్తితో సాగే వేడుకల వల్ల శాంతిభద్రతలకు వచ్చే విఘాతం ఏముంటుంది? శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో సామాన్య భక్తుల స్వేచ్ఛను, వారి నమ్మకాలను హరించడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు ఇప్పుడు ప్రతి ఒక్కరి గుండెల్లో వ్యక్తమవుతున్నాయి.ఈ నేపథ్యంలోనే.. ఆలయ సందర్శనకు విచ్చేసిన కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి, జిల్లా జడ్పీ చైర్మన్ ముత్యాల రామగోవిందరెడ్డి, బద్వేల్ శాసనసభ్యురాలు డాక్టర్ సుధా ముందర బోడపాడు గ్రామ మహిళలు, యువకులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. "ఇంత అన్యాయమా.. దేవుడి కార్యక్రమాలు కూడా చేసుకోనివ్వరా? వీళ్లకు భగవంతుడంటే భయం లేదా?" అంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు దీనిపై ఎంపీ అవినాష్ రెడ్డి స్పందిస్తూ.. కూటమి ప్రభుత్వం పోలీసులను ముందు పెట్టి ఉత్సవాలను సాఫీగా జరగకుండా అడ్డుకుందని, తమ కార్యకర్తలపైనే కాకుండా సాక్షాత్తు ఆంజనేయ స్వామిపై కూడా కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని తీవ్రంగా మండిపడ్డారు. భవిష్యత్తులో ఈ తప్పుడు ఆనవాయితీకి కూటమి ప్రభుత్వం భగవంతునికి, ప్రజలకు సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారి మఠం మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, బిజీవేముల రామసుబ్బారెడ్డి, దుగ్గాయపల్లె మల్లికార్జున రెడ్డి, బద్వేల్ మాజీ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి, బద్వేల్ మాజీ ఎంపీపీ వెంకటేశ్వర రెడ్డి, బ్రహ్మంగారిమఠం మాజీ సింగల్ విండో చైర్మన్ సుబ్బారెడ్డి, ఎగువ నేలటూరు మాజీ ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి, బిజీ వేముల రామకృష్ణారెడ్డి, ముదుమాల సుబ్బారెడ్డి, గాజులపల్లి చిన్న కేశవరెడ్డి, మన్యం రామిరెడ్డి, బిజీ వేముల చిన్న వెంకట సుబ్బారెడ్డి, బిజి వేముల వెంకట సుబ్బారెడ్డి (హోటల్), బీరం పిచ్చిరెడ్డి, బిజీ వేముల సుబ్బారెడ్డి, మధుసూదన్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి, నాగిశెట్టిపల్లె మాజీ సర్పంచ్ అనంతరెడ్డి, దిరశవంచ మాజీ సర్పంచ్, అమీర్ భాష లతో పాటు బద్వేల్, మైదుకూరు ప్రాంతాలకు చెందిన వైయస్ఆర్సీపీ ముఖ్య నాయకులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.మరోవైపు, బోడపాడు గ్రామంలో ఎంతో అట్టహాసంగా సాగాల్సిన ఆంజనేయ స్వామి ఆలయ ఉత్సవాలు నేటితో ముగియనున్నాయి. అయితే ప్రారంభం నుండి చివరి రోజు వరకు ఉత్సవ కార్యక్రమాలు చేసుకోనివ్వకుండా, అధికార బలంతో, పోలీసు ఆంక్షలతో అడ్డుకున్న తీరును గ్రామ ప్రజలు తీవ్రంగా తప్పుబడుతున్నారు. ఒక బాధ్యతాయుతమైన సమాజంలో ప్రభుత్వం, అధికార యంత్రాంగం ప్రజల నమ్మకాలను, సాంప్రదాయాలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయ విబేధాలు ఏవైనా ఉంటే అవి రాజకీయ వేదికలకే పరిమితం కావాలి తప్ప, భక్తుల ఆరాధ్య దైవాల ఉత్సవాల దగ్గరకు తీసుకురావడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని భక్తుల సెంటిమెంట్లతో ఆడుకుంటూ, చివరి రోజు వరకు ఉత్సవాలను ప్రశాంతంగా జరగకుండా చేసిన ఇటువంటి తప్పుడు పోకడలను మేధావులు, సామాన్య ప్రజలు సైతం తీవ్రంగా ఖండిస్తున్నారు. పాలకులు, అధికారులు ఇప్పటికైనా తమ తీరును మార్చుకోవాలని, భవిష్యత్తులోనైనా గ్రామీణ ప్రాంతాల్లో పండుగలను, భక్తుల మనోభావాలను గౌరవించాలని ప్రజాస్వామ్యవాదులు డిమాండ్ చేస్తున్నారు.ం

దేవుడి ఉత్సవాలపై ఆంక్షల పర్వం.. బోడపాడులో భక్తుల ఆవేదన!

హాజరైన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి,జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

బ్రహ్మంగారి మఠం ఉదయం ప్రతినిధి

వైఎస్సార్ జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం బోడపాడు గ్రామంలో ఆధ్యాత్మికత ఉట్టిపడాల్సిన వేళ.. ఆంక్షల నీడలు అలుముకోవడం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఎంతో చరిత్ర కలిగిన ఆంజనేయ స్వామి ఆలయ హనుమాన్ జయంతి ఉత్సవాలను సాఫీగా జరగకుండా, అడుగడుగునా ఆటంకాలు సృష్టించడంపై బోడపాడు గ్రామ మహిళలు, యువత, మరియు భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భక్తిభావంతో నిర్వహించుకునే దేవుడి కార్యక్రమాల్లో కూడా ఈ స్థాయి రాజకీయాలు ఏంటని స్థానికులు బాహాటంగానే ప్రశ్నిస్తున్నారు.నిజానికి, గ్రామీణ ప్రాంతాల్లో ఏటా జరిగే ఆలయ ఉత్సవాలు గ్రామస్తులందరి సమిష్టి వేడుకలు. కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పాల్గొనే పండుగలు ఇవి.

అలాంటిది, హనుమాన్ జయంతిని పురస్కరించుకుని బోడపాడు భక్తులు ఎంతో ఇష్టంగా ఏర్పాటు చేసుకున్న ఉత్సవాల కార్యక్రమాలను సైతం యంత్రాంగం అడుగడుగునా అడ్డుకోవడం నిజంగా విచారకరం. దేవుడి సన్నిధిలో భక్తితో సాగే వేడుకల వల్ల శాంతిభద్రతలకు వచ్చే విఘాతం ఏముంటుంది? శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో సామాన్య భక్తుల స్వేచ్ఛను, వారి నమ్మకాలను హరించడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు ఇప్పుడు ప్రతి ఒక్కరి గుండెల్లో వ్యక్తమవుతున్నాయి.ఈ నేపథ్యంలోనే.. ఆలయ సందర్శనకు విచ్చేసిన కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి, జిల్లా జడ్పీ చైర్మన్ ముత్యాల రామగోవిందరెడ్డి, బద్వేల్ శాసనసభ్యురాలు డాక్టర్ సుధా ముందర బోడపాడు గ్రామ మహిళలు, యువకులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. "ఇంత అన్యాయమా.. దేవుడి కార్యక్రమాలు కూడా చేసుకోనివ్వరా? వీళ్లకు భగవంతుడంటే భయం లేదా?" అంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు దీనిపై ఎంపీ అవినాష్ రెడ్డి స్పందిస్తూ.. కూటమి ప్రభుత్వం పోలీసులను ముందు పెట్టి ఉత్సవాలను సాఫీగా జరగకుండా అడ్డుకుందని, తమ కార్యకర్తలపైనే కాకుండా సాక్షాత్తు ఆంజనేయ స్వామిపై కూడా కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని తీవ్రంగా మండిపడ్డారు. భవిష్యత్తులో ఈ తప్పుడు ఆనవాయితీకి కూటమి ప్రభుత్వం భగవంతునికి, ప్రజలకు సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారి మఠం మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, బిజీవేముల రామసుబ్బారెడ్డి, దుగ్గాయపల్లె మల్లికార్జున రెడ్డి, బద్వేల్ మాజీ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి, బద్వేల్ మాజీ ఎంపీపీ వెంకటేశ్వర రెడ్డి, బ్రహ్మంగారిమఠం మాజీ సింగల్ విండో చైర్మన్ సుబ్బారెడ్డి, ఎగువ నేలటూరు మాజీ ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి, బిజీ వేముల రామకృష్ణారెడ్డి, ముదుమాల సుబ్బారెడ్డి, గాజులపల్లి చిన్న కేశవరెడ్డి, మన్యం రామిరెడ్డి, బిజీ వేముల చిన్న వెంకట సుబ్బారెడ్డి, బిజి వేముల వెంకట సుబ్బారెడ్డి (హోటల్), బీరం పిచ్చిరెడ్డి, బిజీ వేముల సుబ్బారెడ్డి, మధుసూదన్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి, నాగిశెట్టిపల్లె మాజీ సర్పంచ్ అనంతరెడ్డి, దిరశవంచ మాజీ సర్పంచ్, అమీర్ భాష లతో పాటు బద్వేల్, మైదుకూరు ప్రాంతాలకు చెందిన వైయస్ఆర్సీపీ ముఖ్య నాయకులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.మరోవైపు, బోడపాడు గ్రామంలో ఎంతో అట్టహాసంగా సాగాల్సిన ఆంజనేయ స్వామి ఆలయ ఉత్సవాలు నేటితో ముగియనున్నాయి. అయితే ప్రారంభం నుండి చివరి రోజు వరకు ఉత్సవ కార్యక్రమాలు చేసుకోనివ్వకుండా, అధికార బలంతో, పోలీసు ఆంక్షలతో అడ్డుకున్న తీరును గ్రామ ప్రజలు తీవ్రంగా తప్పుబడుతున్నారు. ఒక బాధ్యతాయుతమైన సమాజంలో ప్రభుత్వం, అధికార యంత్రాంగం ప్రజల నమ్మకాలను,

సాంప్రదాయాలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయ విబేధాలు ఏవైనా ఉంటే అవి రాజకీయ వేదికలకే పరిమితం కావాలి తప్ప, భక్తుల ఆరాధ్య దైవాల ఉత్సవాల దగ్గరకు తీసుకురావడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని భక్తుల సెంటిమెంట్లతో ఆడుకుంటూ, చివరి రోజు వరకు ఉత్సవాలను ప్రశాంతంగా జరగకుండా చేసిన ఇటువంటి తప్పుడు పోకడలను మేధావులు, సామాన్య ప్రజలు సైతం తీవ్రంగా ఖండిస్తున్నారు. పాలకులు, అధికారులు ఇప్పటికైనా తమ తీరును మార్చుకోవాలని, భవిష్యత్తులోనైనా గ్రామీణ ప్రాంతాల్లో పండుగలను, భక్తుల మనోభావాలను గౌరవించాలని ప్రజాస్వామ్యవాదులు డిమాండ్ చేస్తున్నారు.

వైసీపీ నాయకుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

బ్రహ్మంగారిమఠం
ఉదయం ప్రతినిధి

బ్రహ్మంగారిమఠం మండలశీ, సోమిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు సోమిరెడ్డి పల్లె ఎంపీటీసీ యల్లటూరు ఈశ్వర్ రెడ్డి అనారోగ్య కారణాల వల్ల ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న ఈశ్వర్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే రఘురాంరెడ్డి,,,, వైసీపీ మండల అధ్యక్షుడు రత్న కుమార్ యాదవ్,, వైసిపి నాయకులు మంగళవారం రోజు పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మండల వైస్ ప్రెసిడెంట్ భర్త రాజా, సోమయ్య, ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు

విద్యార్థులు, యువత వివిధ శిక్షణ సంస్థల కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

ఉద్యోగాలతోపాటు స్వయం ఉపాధిపై కూడా దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ యువజన క్రీడా వారోత్సవాల కింద నైపుణ్యాభివృద్ధిపై ఐడీఓసీలో అవగాహన సదస్సు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిది ఉదయం న్యూస్

మే19 : నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు వస్తాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నైపుణ్యాభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. ఈ సందర్భంగా వివిధ శిక్షణ సంస్థలు ఐటీఐ, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్, ఆర్ సేటీ, జీఎంఆర్, ఐడీటీఆర్, టాస్క్, ఇతర సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి.. ఏ ఏ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు? అర్హత ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో నేటి యువత, విద్యార్థులు చాలా కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటీవల విద్యా శాఖ వారోత్సవాల కింద సమ్మర్ క్యాంపులు నిర్వహించామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఎన్నో అంశాల్లో ప్రతిభ చూపారని గుర్తు చేశారు. విద్యతోపాటు ఆటలు ఆడాలని, దీంతో శారీరక, మానసిక సమతుల్యత ఉంటుందని, క్రమ శిక్షణ అలవడుతుందని వివరించారు. ఉన్నత చదువుతోపాటు టెక్నికల్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకోవాలని సూచించారు. ఇప్పటి పరిశ్రమలకు ఎలాంటి స్కిల్స్ అవసరమో తెలుసుకొని ఆ దిశలో ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు.

ఐటీఐ, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్, ఆర్ సేటీ, జీఎంఆర్, ఐడీటీఆర్, టాస్క్ తదితర సంస్థల్లో అందిస్తున్న ఉచిత శిక్షణ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. పూర్తి వివరాలకు ఆయా సంస్థల్లో సంప్రదించాలని సూచించారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లో శిక్షణ పొందిన వారికి పలు సంస్థలు ఉపాధి కల్పిస్తాయని తెలిపారు. పరిశ్రమల శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అందిస్తున్న స్వయం ఉపాధి స్కీములు, సబ్సిడీ సద్వినియోగం చేసుకొని.. స్వయం యువత ఉపాధి పొందాలని ఆకాంక్షించారు.

జిల్లాలోని వివిధ శిక్షణ సంస్థలు ఏడాది అంతా యువతకు శిక్షణ అందించేలా ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్లాలని సూచించారు. నర్సింగ్ పూర్తి చేసి.. విదేశాల భాష, నైపుణ్యాల్లో పట్టు ఉన్న వారికి టామ్ కామ్ ఆధ్వర్యంలో వివిధ దేశాల్లో ఉపాధి కల్పన అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. జిల్లా నుంచి ఇప్పటిదాకా 45 మందికి విదేశాల్లో కొలువులు వచ్చాయని తెలిపారు.

సంక్షోభాల సృష్టికర్తలు.. మన పాలకులు!

ప్రపంచంలో ఎప్పుడూ ఏదో ఓ సంక్షోభం వస్తూనే ఉంటుంది. ఇరాన్ సంక్షోభం ఇంకా ముగియలేదు. ట్రంప్ మరోమారు రంకెలు వేస్తున్నారు. బాంబులు వేస్తామని బెదిరిస్తున్నారు. ఇదే జరిగితే మరింత ఆర్థిక సంక్షోభం తప్పేలా లేదు. ఈ సంక్షోభాలకు భయపడి సంసారం చేద్దామ లేక ఇల్లు చక్కబెట్టుకుందామా అన్నది పాలకులు ఆలోచన చేయాలి. ముఖ్యంగా ప్రధాని మోడీ ఆర్థిక చర్యలు దిద్దుబాటు లాగా లేవు. కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన వేళ కేవలం కాన్వాయ్‌లో కార్లు తగ్గించడంతో సరిపెట్టేస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్త చిన్నాభిన్నం అవుతోంది. ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గుతోంది. సంక్షేమ పథకాల పేరిట ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయి. వేలకోట్లు వడ్డీలు కట్టడానికే వెచ్చిస్తున్నాయి. ఇందులో తెలుగు రాష్ట్రాలు ముందు న్నాయి. అప్పులు చేసి మరీ పథకాలు అమలు చేస్తున్నారు. ఇంట్లోకి వెళ్లి వండిపెట్టడమే తరువాయి అన్నట్లుగా పథకాలను వండి వారుస్తున్నారు. దీంతో ప్రభుత్వాన్ని నడపడానికి నిత్యం అప్పులు చేయడం, ఉన్న భూములను అమ్మేయడం అలవాటు చేసుకున్నారు. ఓట్ల కోసం నానాగడ్డి కరుస్తారనడానికి ఈ పథకాలే నిదర్శనం. ఇకపోతే పాదుపు విషయంలో ప్రజాప్రతినిధులకు లెక్కేలేదు.

గతంలో మంత్రులు, ముఖ్యమంత్రులు సాధారణ ప్రజల్లాగా విమానాల్లో వెళ్లేవారు. ఇప్పుడు ఏకంగా ప్రత్యేక విమానాలను వాడుతున్నారు. హెలికాప్టర్లకు కొదవే లేదు. మంత్రులు, ఇతర ప్రముఖులు కూడా చీటికీ మాటికీ ప్రత్యేక విమానాలు, హెలికాప్టర్లు వాడుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అత్యవసరంగా వెళ్లడానికి వేరు. కానీ ప్రతి కార్యక్రమం కోసం విమానాలు, హెలికాప్టర్లు విచ్చలవిడిగా వాడేస్తున్నారు. చంద్రబాబు అయితే స్వచ్ఛాంధ్ర, పెన్షన్ల పంపిణీకి చేస్తున్న ఆర్భాటం అంతాఇం తాకాదు. వీటికి వెళ్లకుండా కార్యక్రమాలను నడిపించేవచ్చు. కానీ ఆయన నిత్యం ఏదో ఒక కార్యక్రమంతో ప్రజల్లో ఉండడం కోసం నానా తంటాలు పడుతుంటారు. ముందుగా ఏర్పాటు చేసుకున్న కార్యక్రమాల కు ప్రత్యేక విమానాల అవసరం ఏమిటన్నది బాబు చెప్పాలి. అంతెందుకూ, ఇదివరకు మంత్రులు రైళ్లలో ప్రయాణించేవారు. ఇప్పుడు ఎంతమంది రైలెక్కుతున్నారన్నది తెలియదు. అయితే విమానం లేదా భారీ కాన్వాయ్‌లు వేసుకొని ఊరేగుతున్నారు. మంత్రులు, అధికారులు వారాంతం వచ్చిందంటే చాలు హైదరాబాద్‌లో వాలిపోతున్నారు. ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి కోసం అమరావతి, హైదరాబాద్, బెంగళూరులో ప్రత్యేకంగా భద్రతా సిబ్బంది ఉంటున్నారు. ఇలా చెప్పుకొంటూ పోతే ప్రభుత్వాలలో దుబారాకు అంతే ఉండదు. ఒకప్పుడు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రుల కాన్వాయ్‌లలో ఇన్ని వాహనాలు ఉండేవి కావు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి సైతం మూడు వాహనాలే వినియోగించేవారు. వారి భద్రతను నలుగురైదుగురు సిబ్బంది మాత్రమే చూసేవారు. ఇప్పుడు పదుల సంఖ్యలో వాహనాలను కాన్వాయ్‌లో చేర్చారు. ముఖ్యమంత్రుల బహిరంగ సభలు, సమావేశాలకు వందలమంది పోలీసులను నియమిస్తున్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ల ప్రభావం అధికంగా ఉన్నప్పుడు మంత్రులు, ముఖ్యమంత్రులకు అదనపు భద్రత అవసరమ య్యేది. ఇప్పుడు నక్సలైట్లు దాదాపుగా అంతరించిపోయారని కేంద్రమే ప్రకటించింది. అయినా భద్రతను కుదించడం లేదు. ఈ విషయంలో చంద్రబాబు ఆదర్శమని చెప్పాల్సిందే. హంగూ ఆర్భాటంలో ఆయన ముందుంటారు. ఆయిల్ సంక్షో భంతో ప్రధాని మోదీ పిలుపుతో దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రులు తాము వినియోగించే వాహనాల సంఖ్యను తగ్గించుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ అడుగు ముందుకేసి మరింత జాగ్రత్తలు చేపట్టారు. మహానాడును సైతం వర్చువల్‌గా నిర్వహించాలని నిర్ణయించారు. ఏకంగా మంత్రివర్గ సమావేశంలోనే పొదుపు చర్యలపై చర్చలు జరిపారు. అయితే తమ కార్యక్రమాల్లో పొదుపు పాటించి, దుబారా ఖర్చులు తగ్గించుకోగలిగితే మంచిదే. కానీ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలలో దుబారా సర్వసాధా రణం అయింది. ముఖ్యమంత్రులు పాల్గొనే కార్యక్రమాలకు హంగూ ఆర్భాటం పెరిగింది. దుబారా అని ఆలోచించకుండా మన సొమ్ము కాదు కదా అని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేస్తుంటారు. ఖర్చుల నియంత్రణ, పొదుపు అనేది ప్రజలకు ఆదర్శంగా ఉండాలన్నది కనిపించడం లేదు. మితిమీరిన ఖర్చులతో రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెట్టేసారు. జగన్ ఉండగా అంతకు మించి అన్నట్లుగా డబ్బులను మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేశారు. విశాఖలో అత్యాధునిక గెస్ట్ హౌజ్‌లు కట్టుకున్నారు. ఇప్పటికీ ఎక్కడికి వెళ్లినా మందీ మార్బలంతో పాటు, భారీ కాన్వాయ్‌లతో వెళుతుంటారు.

ఇలా అప్పులు కావడానికి పాలకులు తీరు కారణం. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగినా సంక్షేమ పథకాలతో వారిని నిర్వీర్యులను చేస్తున్నారు. రూపాయికే కిలో బియ్యం, ఉచిత సిలిండర్, ఉచిత కరెంట్, ఉచితంగా చీరలువంటి సంక్షేమ పథకాల అవసరమా అని ఆలోచించడం లేదు. ఉత్పాదక సాధించి, ప్రజలను స్వయం సమృద్ధి వైపు నడిపించాల్సింది పోయి అనుత్పాదక వ్యయం వైపు దేశంతో పాటు ప్రజలను మళ్లించడం ఏ తరహా అభివృద్ధి అన్నది పాలకులు చెప్పాలి. ప్రభుత్వాలు లక్షల కోట్ల అప్పులు చేస్తూ సంక్షేమ పథకాలు అమలు చేయడం ఎందుకో ప్రజలకు జవాబు ఇవ్వాలి. బడా పారిశ్రామికవేత్తలు అప్పులు ఎగవేస్తున్నా ఎందుకు చోద్యం చూస్తున్నారో చెప్పాలి. ఇవన్నీ సవరించుకో నంతవరకు దేశంలో అప్పులమోద ఆధారపడాల్సిందే. పాలకుల తీరు మారాలి. ప్రజలతీరూ మారాలి. కాన్వాయ్‌లలో కార్లు తగ్గించడం కాదు అని గుర్తించాలి. అప్పులుఉ చేయడం, దేశాన్ని అధోగతి పాలు చేయకుండా పాలన చేయడం అలవాటు చేసుకుంటే మంచిది.

నిజామాబాద్ జిల్లాకు పంగనామాలు

- ఇచ్చిన హామీలను పట్టించుకోని రేవంత్
- తలెత్తుకోలేక పోతున్న టీపీసీసీ చీఫ్
- మీడియా సమావేశంలో ఎంపీ అర్వింద్ విమర్శలు

నిజామాబాద్, మే 18 : నిజామాబాద్ జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంగనామాలు పెట్టారని స్థానిక ఎంపీ, బీజేపీ నేత ధర్మపురి అరవింద్ మండిపడ్డారు. ఔటర్ రింగ్ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ హామీలు ఏమయ్యయాని అన్నారు. ఈ హామీలు నెరవేర్చక పోవడంతో పిసిసి చీఫ్ తతెత్తుకోలేక పోతున్నారని అన్నారు. సోమవారం నిజామాబాద్‌లో ఎంపీ అరవింద్ విలేకర్లతో మాట్లా డుతూ.. టీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను రాజకీయంగా అణగదొక్కేందుకే జిల్లాకు మొండిచేయి చూపించారని విమర్శించా రు. ఇంకా ఏ ముఖం పెట్టుకుని ఈ జిల్లాలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తిరుగుతున్నారని ప్రశ్నించారు. నిజామాబా ద్‌కు అవుటర్ రింగ్ రోడ్ ఇస్తామని హామీ ఇచ్చి మరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందూరు ప్రజలను మోసం చేస్తే వారే బుద్ధి చెబుతారన్నారు. దేవుళ్లను మోసం చేసిన వాడికి ప్రజలను మోసం చేయటం లెక్క కాదని నిజామాబాద్ బీజేపీ ఎంపీ పేర్కొ న్నారు. కాంగ్రెస్ హయాంలో నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి కావని కుండ బద్దలు కొట్టారు. ఇప్పటి వరకు నిజామాబాద్ నగరంలో 25 శాతం డ్రైనేజీ పనులు కూడా పూర్తి కాలేదన్నారు. రూ.162 కోట్లకు గాను కేవలం రూ. 10 కోట్ల నిధులు మాత్రమే యుడిసికి ప్రభుత్వం కేటాయించిందని వివరిం చారు. 2039 వరకు రాహుల్ ప్రధాని కారని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. అంటే రాహుల్ ఇక ప్రధాని కాలే రని తెలంగాణ సీఎం చెప్పారు. తద్వారా ఇంకో పదేళ్లు దేశంలో బీజేపీ ఉంటుందని తెలంగాణ సీఎం ఒప్పుకున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి బదులు కోమటిరెడ్డి లాంటి జెన్యూన్ పర్సన్‌ని తెలంగాణ ముఖ్యమంత్రిగా నియమించాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలకు ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ స్పష్టం చేశారు. బుల్లెట్ రైల్ కారిడార్ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. పట్టణాన్ని అప్ గ్రేడ్ చేస్తానని ప్రకటించిన బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసిఆర్‌నే ప్రజలు నమ్మలేదని.. ఇక లేని ఫ్యూచర్ సిటీ అంటే నమ్ముతారా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ చురకలు అంటించారు.

అధిక జ్యేష్ఠం.. ఆరంభం

శుభకార్యాలకు అనువు కాదు

తిరుపతి, మే 18 : ఆదివారం నుంచి అధిక జ్యేష్ఠ మాసం ఆరంభమ య్యింది. అధిక మాసం అంటే అనే సందేహాలు వస్తుంటాయి. ఒకే సంవత్సరంలో ఒకే పేరున్న మాసం రెండు సార్లు వస్తే మొదటిదాన్ని అధికం అని, రెండవదాన్ని నిజమాసమని, శుద్ధం అని అంటారు. హిందూ పంచాంగం చంద్రుడి గమనాన్ని అనుసరిస్తుంది, అయితే గ్రెగోరియన్ క్యాలెండర్ సూర్యుని ఆధారంగా ఉంటుంది. చాంద్రమాన సంవత్సరం సుమారు 354 రోజులు ఉండగా, సౌర సంవత్సరం 365 రోజులు ఉంటుంది. ఈ రెండు మధ్య వచ్చే వ్యత్యాసం వల్ల ప్రతి సంవత్సరం 10,11 రోజుల తేడా ఏర్పడుతుంది. ఈ తేడా ఒక నెలకు చేరినప్పుడు, సుమారు మూడు సంవత్సరాలకు ఒకసారి అదనపు నెలను జోడిస్తారు. దానినే అధిక మాసం అంటారు. ఇది కాలమానం సమతుల్యతను కాపాడడంలో సహాయపడుతుంది. మతపరంగా ఇది ఆధ్యాత్మిక సాధనకు అత్యుత్తమ సమయంగా భావించబడు తుంది. ఈ ఏడాది మే 17, ఆదివారం నుంచి అధిక జ్యేష్ఠ మాసం ప్రారంభం అయ్యింది. 'అసంక్రాంతి మాసో అధికమాసః' అని సనాతన ధర్మశాస్త్రంలో వివరించి ఉంది. అంటే సూర్యుడు ఒక రాశి నుంచి ఇంకో రాశిలోకి ప్రయాణించడాన్ని సంక్రమణం లేదా సంక్రాతి అంటారు. ఏ మాసంలో అయితే సూర్యుడు ఒక రాశి నుంచి ఇంకో రాశిలోకి ప్రవేశించడో ఆ మాసాన్ని అధిక మాసమని అంటారు. పురాణ కథల ప్రకారం, ఈ అదనపు మాసా న్ని మొదట మల మాసం అని పిలిచేవారు. దానిని శుభకార్యాలకు అనుకూలంగా భావించలేదు. ఏ దేవుడు కూడా దీనికి అధిపతిగా ఉండటానికి ముందుకు రాలేదు. అప్పుడు శ్రీమహావిష్ణువు.. తన పేరు అయిన 'పురుషోత్తమ'ను దీనికి ఇచ్చాడు. అప్పటి నుండి ఇది 'పురుషోత్తమ మాసం'గా ప్రసిద్ధి చెందింది. ఈ మాసంలో విష్ణువును ఆరాధిస్తే అనేక రెట్లు పుణ్యఫలాలు లభిస్తాయని విశ్వా సం. చైత్రం నుండి ఆశ్వయుజ మాసం (మార్చి–అక్టోబర్) మధ్య కాలంలో ఏ నెలలో సూర్య సంక్రమణం (సూర్యుడు కొత్త రాశిలోకి ప్రవేశించడం) జరగదో, ఆ నెల అధిక మాసంగా పరిగణించ బడుతుంది...మళ్ళీ 2029 సాధారణ నామ సంవత్సరంలో చైత్ర మాసము అధిక మాసం వస్తుంది..

పాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా సత్వర పరిష్కారం

- జైళ్లను సంస్కరించి ఆధునీకరిస్తున్నాం
- రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత
- కుటుంబంతో కలసి శ్రీవారి దర్శనం

తిరుపతి, మే 18 : రాష్ట్రంలో సంచలనమైన కేసులను త్వరితగతిన విచారించడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు పనిచేస్తున్నాయని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. అవసరమైతే మరిన్ని ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. జైల్ సిబ్బంది, పోలీసులు వేరన్నారు. ఖైదీల్లో పరివర్తన కోసం జైల్ సిబ్బంది వారికి దగ్గరగా ఉంటూ.. మార్పులు తీసుకువస్తున్నారని తెలిపారు. జైల్ నుంచి పెరోల్‌పై వచ్చే వారిపై కూడా నిఘా ఉంచుతున్నామన్నారు. జైళ్ల శాఖలో ప్రక్షాళన చేపడతామని చెప్పారు. తిరుపతిలోని స్పెషల్ సబ్ జైల్లో హోంమంత్రి అనిత ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సోమవారం ఉదయం సబ్ జైల్‌కు వెళ్లిన మంత్రి.. జైలులో ఖైదీలకు కల్పిస్తున్న వసతులను గురించి జైల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హోం మంత్రి మాట్లాడుతూ.. ఖైదీల్లో సత్పవర్తన తీసుకురావడం కోసమే జైళ్లు అని చెప్పుకొచ్చారు. తిరుపతిలోని స్పెషల్ సబ్ జైల్ విస్తీర్ణం తక్కువగా ఉందని.. ఖైదీల సంఖ్య 120 ఉండాల్సింది.. 140 మంది ఉన్నట్లుగా తెలిసిందన్నారు. సబ్ జైల్ ప్రస్తుత విస్తీర్ణం 70 సెంట్లుగా ఉన్నట్లు జైలు అధికారులు చెప్పారన్నారు. దీన్ని పెంచాలా.. లేక మరోచోట నిర్మాణం చేయాలా అనేది పరిశీలిస్తామని తెలిపారు. ఖైదీల భద్రత తమ బాధ్యత అని.. ఖైదీల్లో కూడా పరివర్తన రావాలని హోంమంత్రి అన్నారు. రాజాబ్ క్యాలెండర్ ద్వారా పోలీసు, ఫైర్, జైల్ శాఖల్లో ఖాళీలు భర్తీ చేస్తున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. అంతుకుముందు తిరుమల శ్రీవారిని అనిత కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆమెకు స్వాగతం పలికిన టిటిడి అధికారులు దర్శనం చేయించి, శ్రీవారి తీర్థప్రసాదాలు అందించారు. వేదాశీర్వచనం చేశారు.

ఇంధన పొదుపు అందరి బాధ్యత

సైకిల్‌పై గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

విజయవాడ, మే 18 : పర్యావరణ పరిరక్షణ, ఇంధన పొదుపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ కోరారు. ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు సీఎం చంద్రబాబు సూచనలతో తమ వాహనాలను పక్కన పెట్టి, పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గిస్తూ కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి తోడ్పాటునందించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే సైకిల్‌పై పర్యటించారు. కార్యకర్తలు, అనుచరులతో కలిసి నాగేశ్వరరావు పేట నుంచి ఎండపల్లి, అక్కడి నుంచి చిన్నపాండ్రాక, అనంతరం పాండ్రాక నుంచి నారాయణపురం వరకు సుమారు 50 కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణిస్తూ వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబా బు ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఇంధన పొదుపుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. నాయకులు ఆదర్శంగా నిలిస్తేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందన్నారు. సామాన్య ప్రజలు కూడా సాధ్యమైనంత వరకు సమీప ప్రయాణాలకు సైకిల్ లేదా నడకను అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాల నేపథ్యంలో విదేశీ దిగుమతుల పై ఆధారపడటం తగ్గిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని చెప్పారు. ఆయన వెంట అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో ఉన్నారు.

కేబీఆర్ పార్క్ చుట్టూ చెట్ల నరికివేతపై స్టే

సుప్రీం ఆదేశాలతో నిలిచిపోనున్న ఫ్లై ఓవర్ నిర్మాణాలు

న్యూఢిల్లీ, మే 18 : కేబీఆర్ పార్క్ పరిసరాల్లో చెట్ల నరికివేతపై సుప్రీం కోర్టు స్టే విధించింది. ఎకో సెన్సిటివ్ జోన్ లోపల చెట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నరకరాదని ఉన్నత న్యాయ స్థానం ఆదేశాలు జారీ చేసింది. కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టగా.. చెట్ల నరికివేతపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. సోమవారం జస్టిస్ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం ముందు ఈ పిటిషన్‌పై విచా రణ జరిగింది. పర్యావరణ ప్రేమికుల తరఫున సీనియర్ కౌన్సిల్ కె. వివేక్ రెడ్డి బలమైన వాదనలు వినిపించారు. చెట్ల నరికివేత వల్ల వస్తున్న పర్యావరణ నష్టాన్ని వివరించి, ప్రభుత్వ నిర్మాణ పనులపై స్టే విధించాలని కోర్టును కోరారు. దీంతో చెట్ల నరికివేతపై స్టే ఇచ్చిన సుప్రీంకోర్టు.. తదుపరి విచారణను జూలై 27కు వాయిదా వేసింది. సు ప్రీంకోర్టు స్టే ఆదేశాలతో ఎస్ఆర్‌డీపీ పనులు తాత్కాలికంగా నిలిచిపోనున్నాయి. ప్రధానంగా కేబీఆర్ జంక్షన్ పరిసరాల్లో ఫ్లై ఓవర్ల నిర్మాణానికి భారీ ఆటంకం ఏర్పడింది.

ఎదురు కట్నం ఇచ్చి యువతితో పెళ్లి

ఒక్కరోజులోనే ప్రేమించిన యువకుడితో జంప్

జనగామ, మే 18 : జనగామ జిల్లా బచ్చన్నపేటలో నాటి కన్యాశుల్కాన్ని తలపించే ఘటన చోటు చేసుకుంది. 18 ఏళ్ల యువతికి 45 ఏళ్ల వ్యక్తితో సవతి తల్లి–తండ్రి వివా హం జరిపించిన ఘటన గ్రామంలో సంచలనం సృష్టించి చింది. బచ్చన్నపేటకు చెందిన బీఆర్ఎస్ నేత ప్రశాంత్ రెడ్డి ఇటీవల వార్డు మెంబర్‌గా ఎన్నికయ్యాడు. అదే గ్రామానికి చెందిన దంపతులకు రూ.20 లక్షల అప్పు ఇచ్చాడు ప్రశాంత్ రెడ్డి. అయితే అప్పు తిరిగి ఇవ్వకపోవ డంతో వారి కూతురినిచ్చి పెళ్లి చేయాలని ఒత్తిడి చేశాడు. అవస రమైతే ఎదురుకట్నం ఇస్తానని ఆశ చూపి కొంత డబ్బు ముట్టజెప్పాడు. దీంతో సవతి తల్లి– తండ్రి కలిసి తమ 18 ఏళ్ల కుమార్తెను బలవంతంగా ఒప్పించి ప్రశాంత్ రెడ్డితో వివాహం జరిపించారు. అప్పటికే యువతి మరో యువకు డిని ప్రేమించింది. దీంతో పెళ్లైన మరుసటి రోజే ప్రియుడి తో యువతి పరారైంది. స్నేహితుల సహాయంతో ప్రశాంత్ రెడ్డి నుంచి తప్పించుకున్న యువతి.. హైదరాబా ద్‌లో మహిళా కమిషన్‌ను ఆశ్రయించింది. ఈ ఘటనపై విచార ణ చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి మహిళా కమిషన్ ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

భూ తగదాలతో అక్కను హత్య చేసిన తమ్ముడు

సూర్యాపేట, మే 18 : భూ తగాదాల కారణంగా తమ్ముడు తన అక్కపై కత్తితో దాడిచేసి హత్య చేశాడు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా ఆత్మకూరు (ఎస్) పోలీస్ స్టేషన్ పరిధి తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సురిగి సైదులుకు, అతడి సోదరి అంజమ్మకు మధ్య భూమి కోసం గొడవలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి గతంలో ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇరువర్గాలను బైండోవర్ చేసి పోలీసులు హెచ్చరించారు. ఈ క్రమంలో ఆమెను అడ్డు తప్పిస్తే త్వరగా భూమిని సొంతం చేసుకోవ చ్చని సైదులు భావించాడు. పనికి వెళ్తున్న అంజమ్మపై విచక్షణారహితంగా కత్తితో దాడి చేసి హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలిని పరిశీలిం చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

డేటింగ్‌లో శ్రీలీల, తిలక్‌వర్మ

రూమర్స్‌ను ఖండించిన తల్లి స్వర్ణలత

నటి శ్రీలీల, క్రికెటర్ తిలక్ వర్మ డేటింగ్‌లో ఉన్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలు జోరందుకున్నాయి. దీంతో శ్రీలీల తల్లి స్వర్ణలత వాటిని ఖండిస్తూ శ్రీలీల పెళ్లికి ఇంకా సమయం ఉందని చెప్పారు. సోషల్ మీడియాలో వస్తోన్న వార్తలు పూర్తిగా అవాస్తవం, నిరాధారం. ఇలాంటి కథలు ఎలా పుట్టుకొస్తాయో తెలియట్లేదు. ఈ వార్తలలో అణువంత కూడా నిజం లేదు. శ్రీలీల ప్రస్తుతం తన చదువు, యాక్టింగ్‌లో బిజీగా ఉంది. ఏ మాత్రం విరామం దొరికినా నీట్-పీజీ ఎగ్జామ్‌కు ప్రిపేర్ అవుతోంది. ఇలాంటి వ్యక్తిగత విషయాల గురించి ఆలోచించడానికి ఆమెకు మరో ఐదారు సంవత్సరాల సమయం ఉందని స్పష్టతనిచ్చారు. 2025 డిసెంబర్‌లో శ్రీలీల-తిలక్ ఇద్దరూ తిరుమలను సందర్శించడం, వాంఖడే టీ20 మ్యాచ్‌లో నటి సందడి చేయడం.. ఇవి రెండూ ఉద్దేశపూర్వకంగా జరగలేదని ఆమె అన్నారు. వాటి ఆధారంగా కథలు అల్లుకుపోవద్దని కోరారు. గతంలో కూడా శ్రీలీలపై ఇలాంటి వార్తలు వచ్చినప్పుడు స్వర్ణలత ఖండించారు.ం

బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్‌తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు బీటౌన్‌లో కథనాలు రాగా వాటిని ఖండించారు. కార్తిక్ ఆర్యన్ తల్లి, నేనూ ఇద్దరం గైనకాలజిస్టులం. మా వైద్య నేపథ్యం కారణంగా వృత్తిపరంగా కలుసుకుంటాము. దురదృష్టవశాత్తూ.. అందరూ శ్రీలీల, కార్తిక్‌లకు రిలేషన్ ఉందని రాయడం మొదలుపెట్టారని ఖండించారు.

కాఫీకప్పులో తుఫాన్

కురుప్పులో విజయ్ అంటూ..ప్రచారం

సూర్య, త్రిష ప్రధాన పాత్రల్లో ఆర్‌జే బాలాజీ తెరకెక్కించిన చిత్రం 'కరుప్పు' తెలుగులో వీరభద్రుడుగా తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఆదరణ సొంతం చేసుకుంటోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ మూవీకి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వైరల్ అవుతోంది. ఇందులో విజయ్ నటించారంటూ ఓ వీడియో తెగ చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన సూపర్ హిట్ మూవీ 'లియో' చిత్రానికి సంబంధించిన రిఫరెన్స్ ఉన్నట్లు నెటిజన్లు గుర్తిస్తున్నారు. 'కరుప్పు'లో వచ్చే ఒక సన్నివేశంలో ఎవరో కాఫీ పెడుతున్నట్లు చూపిస్తారు. అయితే ఆ కాఫీ పెడుతున్న వ్యక్తి మరెవరో కాదు.. 'లియో' సినిమాలోని పార్థిబన్ (విజయ్) క్యారెక్టరేనని ఊహించుకుంటున్నారు.

పైగా ఈ సన్నివేశానికి ముందు కాఫీ షాప్‌లో సర్వర్.. 'నీకు స్పెషల్ లియో కాఫీ తెస్తాను' అనడం.. అక్కడ కాఫీ పెడుతోన్న వ్యక్తిని వెనక నుంచి మాత్రమే చూపించడంతో అందరూ విజయ్ అతిథి పాత్రలో నటించారా! అని మాట్లాడుకుంటున్నారు. ఇక్కడ మరో ఆసక్తికర విషయం ఏమిటంటే.. కాఫీ షాప్ సన్నివేశంలో కనిపించిన శాండీ, జననీ ఇద్దరూ విజయ్ 'లియో'లోనూ కాఫీషాప్ సీన్‌లో నటించారు. ఈ సన్నివేశంపై నెటిజన్లు ఆసక్తికర కామెంట్స్ పెడుతున్నారు. 'ఈ సీన్ వచ్చినప్పుడు థియేటర్ అరుపులతో దద్దరిల్లింది' అని ఒకరు అనగా.. కరుప్పు' సినిమాలో ఆ కాఫీ కప్పు, ఆ మేకింగ్ స్టైల్ చూస్తుంటే కచ్చితంగా అది 'లియో' సినిమాలోని పార్థిబన్ కేఫ్ రిఫరెన్సే. ఆర్జే బాలాజీ నిజంగానే గట్టి ప్లాన్ చేశారు అని మరో నెటిజన్ కామెంట్ పెట్టారు.

పెద్దికి సెన్సార్ క్లీయరెన్స్

3గంటల రన్ టైమ్ అంటూ ప్రచారం

రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సన దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న పాన్ ఇండియా రస్టిక్ స్పోర్ట్స్ డ్రామా పెద్ది విడుదలకు సిద్ధమవుతోంది. వృద్ధి సినిమాస్ పతాకంపై నిర్మాత వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని విడుదల దిశగా మరో అడుగు ముందుకు వేసింది. చిత్రానికి సెన్సార్ బోర్డు నుంచి అధికారిక క్లియరెన్స్ లభించినట్లు సమాచారం. దీంతో పాటు ఈ సినిమాకు సంబంధించిన రన్‌టైమ్, సెన్సార్ టాక్ ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. సాధారణంగా ప్రస్తుతం కమర్షియల్ చిత్రాలు రెండున్నర గంటల లోపే ఉండేలా దర్శకులు ప్లాన్ చేస్తున్నారు. అయితే 'పెద్ది' విషయంలో దర్శకుడు బుచ్చిబాబు కథపై పూర్తి నమ్మకంతో భారీ నిడివిని ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రం దాదాపు 3 గంటల 9 నిమిషాల (189 నిమిషాలు) రన్‌టైమ్‌తో సెన్సార్ పూర్తి చేసుకుందని సమాచారం. రంగస్థలం తర్వాత రామ్ చరణ్ కెరీర్‌లో ఇంతటి సుదీర్ఘ నిడివితో వస్తున్న సినిమా ఇదే కావడం విశేషం. సినిమాలోని భావోద్వేగాలు, యాక్షన్ ఎలిమెంట్స్, కథలోని తీవ్రత ప్రేక్షకులను మొత్తం ప్రయాణంలో కట్టిపడేస్తాయని చిత్ర బృందం ధీమాగా ఉంది. ఎక్కడా కథ నెమ్మదించకుండా స్క్రీన్‌ప్లేను బుచ్చిబాబు ప్రత్యేకంగా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రం 1980ల కాలం నాటి గ్రామీణ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే జీవన విధానం, క్రీడా సంస్కృతి, మనుషుల మధ్య ఉన్న భావోద్వేగాలు, పంతాలు, పట్టింపులను కథలో ప్రధానాంశాలుగా తీసుకున్నట్లు సమాచారం. ఈ సినిమాలో రామ్ చరణ్ పూర్తిగా కొత్త రస్టిక్ లుక్‌లో కనిపించనున్నారు. పాత్ర కోసం ఆయన తన శరీరాకృతిని కూడా ప్రత్యేకంగా మార్చుకున్నట్లు ఇప్పటికే విడుదలైన పోస్టర్లు స్పష్టం చేశాయి. ఈ లుక్‌కు అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. సెన్సార్ బృందం నుంచి కూడా సినిమాకు మంచి స్పందన వచ్చినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా రామ్ చరణ్ నటన, బుచ్చిబాబు మేకింగ్, సినిమాలోని ఎమోషనల్ కంటెంట్ ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయని టాక్ వినిపిస్తోంది. కేవలం యాక్షన్ మాత్రమే కాకుండా కథలోని భావోద్వేగాలు ప్రేక్షకులను కదిలించే స్థాయిలో ఉంటాయని కూడా సమాచారం.

కొరటాల, బాలయ్య కాంబో

ఆసక్తికర అప్‌డేట్లతో చిత్రసీమలో హాట్ టాపిక్ టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్న కాంబినేషన్లలో ఒకటిగా మారిన నటసింహం నందమూరి బాలకృష్ణ దర్శకుడు కొరటాల శివ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్లు ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కబోయే సినిమా కోసం బాలయ్య సరికొత్త మేకోవర్‌లో కనిపించనున్నారనే వార్త అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ చిత్రంలోని సెకండ్ హాఫ్‌లో వచ్చే కీలక ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ కోసం బాలకృష్ణ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించనున్నారట. ముఖ్యంగా ఈ పాత్ర కోసం ఆయన హెయిర్ స్టైల్‌లో ప్రత్యేక మార్పులు చేయనున్నట్లు తెలుస్తోంది. సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ ఆలిమ్ హాకిమ్ ప్రత్యేకంగా బాలయ్య కోసం కొత్త హెయిర్ డిజైన్ రూపొందిస్తున్నట్లు సమాచారం. కేవలం హెయిర్ స్టైల్ మాత్రమే కాదు, బాలకృష్ణ డ్రెస్సింగ్ స్టైల్‌లో కూడా మార్పులు చేయనున్నారని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు అభిమానులు చూడని విధంగా అల్ట్రా స్టైలిష్ మాస్ లుక్‌లో నటసింహం కనిపించబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఇక ఈ చిత్రం షూటింగ్ విషయానికి వస్తే, ఆగస్టు నెలలో సినిమా సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది. మొదటి షెడ్యూల్‌ను భారీ యాక్షన్ సీక్వెన్స్‌తో ప్రారంభించేందుకు మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు సమాచారం. యాక్షన్‌తో పాటు భావోద్వేగాలకు కూడా ఈ సినిమాలో సమాన ప్రాధాన్యం ఉండబోతుందని తెలుస్తోంది. ముఖ్యంగా ఈ చిత్రంలో ఫ్యామిలీ ఎమోషన్స్ కీలకంగా ఉండనున్నాయని, కొరటాల శివ తన స్టైల్‌కు తగ్గట్టుగానే బలమైన సందేశంతో కూడిన కథను సిద్ధం చేశారని టాక్ వినిపిస్తోంది. దేవర తర్వాత కొరటాల తెరకెక్కిస్తున్న సినిమా కావడంతో కథ విషయంలో ఆయన చాలా సమయం తీసుకుని కసరత్తు చేసినట్లు తెలుస్తోంది. ఇక నిర్మాణ బాధ్యతలను నిర్మాతలు సుధాకర్ చెరుకూరి, సుధాకర్ మిక్కిలినేని సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. బాలయ్య ఇప్పటికే వరుస విజయాలతో ఫుల్ ఫామ్‌లో ఉండగా, కొరటాల శివతో మొదటిసారి జతకట్టడం వల్ల ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. మాస్ ఎలిమెంట్స్, ఎమోషన్స్, స్టైలిష్ ప్రెజెంటేషన్ కలిస్తే ఈ సినిమా మరో భారీ హిట్‌గా నిలుస్తుందా అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.



అట్లీ-ప్రియ దంపతులకు కూతురు

మియూగా నామకరణం చేసినట్లు వెల్లడి తమిళ దర్శకుడు అట్లీ కుటుంబంలో ఇటీవల ఆనందం రెట్టింపైంది. స్టార్ దర్శకుడు అట్లీ, ఆయన భార్య ప్రియ దంపతులకు ఇటీవల పండంటి ఆడబిడ్డ జన్మించింది. ఇప్పుడు తమ చిన్నారి కుమార్తెకు పెట్టిన ప్రత్యేకమైన పేరు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. గత ఏప్రిల్‌లో జన్మించిన తమ కుమార్తెకు అట్లీ దంపతులు 'మియూ' అనే ప్రత్యేకమైన పేరును ఖరారు చేశారు. పాప పుట్టిన దాదాపు నెల రోజుల తర్వాత, ఆదివారం సోషల్ మీడియా ద్వారా ఈ పేరును అధికారికంగా వెల్లడించారు. ఈ సందర్భంగా చిన్నారి చేతిని ప్రేమగా పట్టుకున్న ఓ మధురమైన ఫోటోను అభిమానులతో పంచుకున్నారు. ఆ పోస్ట్‌లో వారు, మా హృదయాలకు ఒక కొత్త ఇల్లు దొరికింది. ఆమె పేరు మియూ. మా గుండెల్లో అత్యంత పెద్ద స్థానాన్ని సంపాదించుకున్న చిన్నారి దేవత అంటూ భావోద్వేగంగా రాసుకొచ్చారు. ఈ పేరును ప్రత్యేకంగా నిలబెట్టింది దాని అర్థమే. సాధారణంగా భారతీయ లేదా సంస్కృత మూలాల పేర్లు ఎక్కువగా కనిపిస్తుంటాయి. అయితే అట్లీ దంపతులు జపనీస్ సంస్కృతి నుంచి ఈ పేరును ఎంపిక చేసుకున్నారు. జపనీస్ భాషలో 'మియూ' అంటే అందం, ప్రేమ, పవిత్రమైన సౌమ్యత కలిగిన వ్యక్తి అనే అర్థం వస్తుంది. ఈ విభిన్నమైన పేరు నెటిజన్లను ఆకట్టుకుంటోంది. సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియాలో అట్లీ దంపతులకు అభినందనలు తెలియజేస్తున్నారు.

టాక్సిక్ విడుదలలో మరింత జాప్యం

కారణాలను వెల్లడించిన హీరో యశ్

యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'టాక్సిక్'. దీని విడుదల కోసం అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ సినిమా విడుదల గురించి తాజాగా యశ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. దీని రిలీజ్ విషయంలో హాలీవుడ్ తరహా ప్రణాళికలు ఫాలో అవుతున్నట్లు చెప్పారు. అది ఇక్కడి వాళ్లకు నచ్చకపోవచ్చని కానీ, తాను ఏం చేసినా అభిమానుల కోసమేనని అన్నారు. ఓ హాలీవుడ్ మ్యాగజైన్ కవర్ ఫొటోకు పోజిలిచ్చిన యశ్.. దానికి ఇచ్చిన ఇంటర్వ్యూలో 'టాక్సిక్' వాయిదాల గురించి మాట్లాడారు. ఆ సినిమా అంతర్జాతీయ స్థాయిలో విడుదల కానుంది. మేం అన్ని ప్రాంతాలను దృష్టిలోపెట్టుకుని విడుదలను ప్లాన్ చేస్తున్నాం. అంతర్జాతీయ స్థాయి గుర్తింపు కోసం మేము తీసుకునే వ్యూహాత్మక నిర్ణయాలు, సాధారణంగా మన దేశంలో సినిమా విడుదల పద్ధతులకు పూర్తి భిన్నంగా ఉంటాయి. ఇక్కడ సినిమాను ప్రకటించినప్పటినుంచే ప్రమోషన్స్, మార్కెటింగ్ మొదలుపెడతారు. కానీ, 'టాక్సిక్' విషయంలో మేము హాలీవుడ్ విధానాన్ని అనుసరిస్తున్నాం. మొదట సినిమాను మొత్తం పూర్తి చేసి, ఆ తర్వాతే డిస్ట్రిబ్యూషన్ గురించి మాట్లాడుకుంటాం. ప్రస్తుతం నేను సినిమా విడుదల ప్రణాళికల పనుల్లోనే ఉన్నాను. ఈ పద్ధతి కచ్చితంగా అభిమానులకు నచ్చకపోవచ్చని అన్నారు. మొదట ఈ సినిమాను మార్చి 19న విడుదల చేయాలని భావించారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల దృష్ట్యా జూన్ 4కు వాయిదా వేశారు.

తర్వాత ఈ తేదీకి కూడా రావడం లేదంటూ యశ్ పోస్ట్ పెట్టారు. గ్లోబల్ మార్కెట్‌ను దృష్టిలోపెట్టుకుని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. సినిమా షూటింగ్ ఎప్పుడో పూర్తయిందని ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి రిలీజ్ చేయాలనే ఇప్పుడు వాయిదా వేస్తున్నట్లు వెల్లడించారు.



Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.